MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas


సంపుటి :18 సంచిక: 7 రంగారెడ్డి మార్చి 2020 పేజీలు : 36 వెల : రూ. 10/-

## ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన రెడ్డితో శ్రీ సి ఎస్ రెడ్డి !



గ్రామ సచివాలయాల సిబ్బందికి శిక్షణ ఆవశ్యకతపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన రెడ్డితో 'మహిళాభివృద్ధి సొసైటీ' ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డబ్ల్యు ఆర్ రెడ్డి, వికేంద్రీకృత అభివృద్ధి నిపుణుడు శ్రీ డి కె పాల్ ఫిబ్రవరి 6వతేదీన చర్చించినప్పటి దృశ్యం

## సాగుకు సాంకేతిక సొగసులు !



ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించడంకోసం చెన్నైకి చెందిన ఎం ఎస్ ఎస్ ఆర్ ఎఫ్ సంస్థతో ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన రెడ్డి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్న ఎం ఎస్ ఎస్ ఆర్ ఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ హరిహరన్, ఏ పి వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీ అరుణ్ కుమార్

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!





భారతీయ సూక్ష్మరుణ మాతృమూర్తి **శ్రీమతి విజయలక్ష్మి దాస్** కు స్మృత్యంజలి!

అనుక్షణం అభివృద్ధి మంత్రంతో ముందడుగు వేస్తున్న ఐ ఏ ఎస్ అధికారులు !




శ్రీ బి. జనార్ధనరెడ్డి



శ్రీ ఎన్. సత్యనారాయణ

Brot für die Welt బ్రెడ్ ఫర్ ది వరల్డ్ సౌజన్యంతో

రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యుల అవగాహన కోసం మాస్ రూపొందించిన
ఆరు పుస్తకాల మాలికలో మొదటి పుస్తక ముఖచిత్రం !



# మహిళా సాధికారత

సంపుటి 18 సంచిక 7




# కరదీపికలు !

**సంపాదకీయం**

భారతదేశంలో రైతులు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నప్పటికి, గత దశాబ్దకాలంలో వ్యవసాయరంగంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తున్నది. రైతులను సంఘటితపరచి, రైతుల శ్రేయస్సుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓ లు) ఏర్పాటు చేయడం అనేది విధాన నిర్ణేతలకు, ప్రోత్సాహకులకు అత్యంత ఆమోదయోగ్యమైన సంస్థాగత ప్రక్రియగా రూపొందింది. భారతదేశంలో వచ్చే ఐదేళ్ళలో రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి అనుసరించవలసిన తిరుగులేని వ్యూహం ఎఫ్ పి ఓ! దేశంలో ఇప్పటికే వివిధ సంస్థల ద్వారా దాదాపు 5000 ఎఫ్ పి ఓ లు ఏర్పాటయ్యాయి, ఇంకా ఎన్నో ఏర్పాటు కానున్నాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో రైతులు దాదాపు 700 ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసుకున్నారు.

అయితే, ఎఫ్ పి ఓ ఉద్యమం ఇప్పటికీ ప్రారంభ దశను దాటలేదు. కారణం ఏమిటంటే, ఎఫ్ పి ఓ ల పాలకవర్గమునకు చాలా తక్కువ శిక్షణ అందటమే. ఫలితంగా వారు తమ ఎఫ్ పి ఓ ఆశయం (విజన్), వ్యాపార దృక్పథం, సామర్థ్యాల విషయంలో తమ ప్రోత్సాహక సంస్థలపైనే ఆధారపడవలసి వస్తున్నది. మంచి శిక్షణ పొంది, అంకిత భావంతో, దృఢంగా వ్యవహరించే కార్యనిర్వాహక అధికారులు లేని లోటు ఎఫ్ పి ఓలలో కనిపిస్తున్నది. ఎఫ్ పి ఓ లు ఇంకా సుపరిపాలన, వ్యాపార నిర్వహణ, సమర్థమైన వ్యవస్థలు, నిధుల అందుబాటు, మార్కెట్ సౌకర్యం, ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి అనేక ఇతర సవాళ్ళను కూడా ఎదుర్కోవలసి వస్తున్నది. వ్యవసాయ విలువ గొలుసు మరింత మెరుగుపడేలా తగినంతగా ప్రభావితం చేయగల సామర్థ్యం ఎఫ్ పి ఓ లకు ఇంకా సుదూరంగానే వున్నది.

ఎఫ్ పి ఓ లు తమ సభ్యుల కోసం పని చెయ్యాలి. సభ్యులైన రైతులకు అవసరమైన ముఖ్య సేవలనందించి, వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, అంతేకాక ఎఫ్ పి ఓలు వ్యాపార సంస్థలుగా ఎదిగి విజయవంతంగా మనుగడ సాగించాలంటే, ఎఫ్ పి ఓ ల పాలకవర్గము వారి సంస్థలను సమర్థంగా నిర్వహించగలిగే శక్తి సామర్థ్యాలను కలిగి వుండటం చాలా ముఖ్యము. ఎఫ్ పి ఓల పాలకవర్గానికి, సిబ్బందికి, సభ్యులకు కూడా నిరంతరం శిక్షణ సమకూర్చడం, మార్గదర్శనం చేయడం ఏపిమాస్‌కు అత్యంత ప్రాధాన్యాంశం. ఏపిమాస్ తన ఇంక్యుబేషన్ సెంటరు ద్వారా అనేక ఎఫ్ పి ఓ ల ఏర్పాటును స్వయంగా ప్రోత్సహించడంతో పాటు, ఇతర ప్రోత్సాహక సంస్థలు ఏర్పాటు చేసిన ఎఫ్ పి ఓ లు వ్యవసాయిక విలువ గొలుసు మెరుగుదలకు తగిన చర్యలు తీసుకునే విధంగా మార్గదర్శకత్వం వహిస్తున్నది.

స్వయం నియంత్రణ ఉద్యమములో భాగముగా స్వయం సహాయక సంఘాలకు మరియు సమాఖ్యలకు తమంతట తామే నేర్చుకొనుటకు కరదీపికలను ఏపిమాస్ రూపొందించింది. ఈ కరదీపికలు రూపొందించటములో, శిక్షణలో అపారమైన అనుభవం కలిగిన శ్రీ మధుమూర్తి, శ్రీమతి రామలక్ష్మి నాయకత్వంలో ఏపిమాస్ బృందం, రిసోర్స్ సంస్థలు, భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు, శిక్షణా సంస్థలు, రైతు ఉత్పత్తి దారుల సంస్థల ప్రతినిధుల సహకారంతో ఎఫ్ పి ఓ ల పాలకవర్గ సభ్యుల కోసం సులువుగా అవగాహన పొందగలిగే పుస్తక మాలికలను తయారుచేసింది. ఇవి : ఎఫ్ పి ఓ ఆవశ్యకత, ప్రాముఖ్యం, సంస్థాగత స్వరూపం మరియు రూపకల్పన, సభ్యత్వం, నాయకత్వం, పాలన, యాజమాన్యం, చట్టబద్ధత, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదకత పెంపుదల, సామూహిక మార్కెటింగ్ (పెట్టుబడులు, ఉత్పత్తులు), వ్యవసాయ సేవల కేంద్రం నిర్వహణ, ఖాతాల నిర్వహణ, ఆర్థిక నిర్వహణ అనే అంశాలకు సంబంధించినవి.

ఎఫ్ పి ఓ అనేది శాశ్వతంగా కొనసాగే స్వయం నిర్ణయాధికారం గల ప్రజాస్వామ్య సంస్థ. ఎఫ్ పి ఓ పాలకవర్గమునకు, పదాధికారులకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతాయి, పాలకవర్గ సభ్యులు మారుతూ ఉంటారు. అందువల్ల ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులకు సామర్థ్యాల పెంపుదల అవసరము ఎప్పుడూ ఉంటుంది. ఎఫ్ పి ఓలు సమర్థ నిర్వహణతో తమ సభ్యులకు సేవలు అందించడానికి ఈ పుస్తక మాలిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నదని మా గట్టి నమ్మకం. ఈ పుస్తక మాలిక ద్వారా ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులు తమ అవగాహనను పెంపొందించుకునేలా ఎఫ్ పి ఓ ల ప్రోత్సాహక సంస్థలు వారికి తగిన తోడ్పాటు అందించాలి. ఎఫ్ పి ఓ లు స్వయం నిర్వహణతో, సమర్థంగా పని చేసే వ్యాపార సంస్థలుగా ఎదిగే విధంగా వాటికి తగిన మార్గదర్శకత్వం వహించడం కోసం ఎఫ్ పి ఓల ప్రోత్సాహక సంస్థలు, ఇతర భాగస్వాములు కూడా ఈ పుస్తక మాలికను ఉపయోగించుకోవచ్చు. ఈ పుస్తక మాలికను తెలుగులో, ఆంగ్లంలో తీసుకువచ్చే బాధ్యతను ఏపిమాస్ చేపట్టింది. అవసరానికి అనుగుణంగా ఈ పుస్తక మాలికను ఇతర భారతీయ భాషలలోకి తగిన రీతిలో అనువదించే బాధ్యతను రిసోర్స్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్, శిక్షణా సంస్థలు వహించవలసి ఉంటుంది. అటువంటి ఏ ప్రయత్నానికైనా ఏపిమాస్ తప్పక తన తోడ్పాటును అందిస్తుంది. ప్రతిస్పందనల కోసం నిరీక్షిస్తుంటాము.




Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**


**ఓర్పు ఎంత కష్టమనిపిస్తుందో, దాని వల్ల కలిగే ప్రతిఫలం అంత ఆనందంగా వుంటుంది**

# మహిళా సాధికారత


ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి కన్సల్టెంట్ : కె.రఘురామరాజు


## లోపలి పేజీలలో ....


- గ్రామ సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం! ...05
- గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షణ ! ...09
- గ్రామీణ పేదలకు వ్యాపార సహకారం ! . .11
- ఆంధ్రప్రదేశ్ రైతులకు సాంకేతిక సహకారం! ...12
- ఎఫ్ పి ఓ ల కొత్త సి ఇ ఓ లకు 'మాస్' శిక్షణ! ...13
- ప్రాజెక్ట్ పర్యవేక్షణాధికారుల క్షేత్ర సందర్శన! ...15
- 3 రాష్ట్రాలలో ముందున్న చిత్తూరు ఎఫ్.పి.ఓలు ...17
- క్లిష్ట సమస్యల పరిష్కర్త జనార్దనరెడ్డి ...18
- ప్రజలతో సన్నిహితంగా సత్యనారాయణ ...19
- నిరంతర సమావేశాల ద్వారా రైతులలో చైతన్యం...20
- ఆజీవ, ధీశాలి మహిళా రైతుల సదస్సు! ...22
- ఏపిఆర్ఐజిపి, స్వస్త్ భారత్ బృందం పర్యటన ...24
- మహిళలు హక్కులను సాధించే సమానత్వ తరం...27
- నాబార్డు ఎఫ్ పి ఓల సిబ్బందికి శిక్షణ ...30
- ఎరువుల సామర్థ్యం పెంచే చిట్కాలు! ...31
- భారతీయ సూక్ష్మరుణ మాతృమూర్తి ...32
- తేనెటీగల పెంపకానికి రాయితీలు ! ...34


**గమనిక :** 'మహిళా సాధికారత' అనంతమైన భిన్నత్వం నుంచి ఆశావహమైన ఏకత్వానికి వేదిక. ఈ పత్రికలో ప్రచురించే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు పత్రికా నిర్వాహకుల అభిప్రాయాలు కాకపోవచ్చు.

### 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశంలోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానకార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.

| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | | |
|---|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : | రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : | రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : | రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**


మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం ,ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089 ఫోన్స్ : 08413-403118/ 19/20, ఫాక్స్ : 08413-403117 Web:www.apmas.org , E Mail: info@apmas.org


నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుంది, నిరంతరం శ్రమించే వ్యక్తిని చూసి ఓటమి భయపడుతుంది

# గ్రామ సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం!

– అరుణతార

మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా 2019 అక్టోబర్ 2వ తేదీన, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు 'గ్రామ సచివాలయాల' వ్యవస్థ ద్వారా నాందీ పలికారు మన యువనేత, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారు.

గాంధీజీ ఆశించినట్లుగా మన గ్రామాలన్నీ సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించడానికి ప్రధానాంశాలైన, 'స్వయం సమృద్ధి', 'స్వావలంబన', 'స్వపరిపాలన' సాధనకు ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ శ్రీకారం చుట్టింది. స్వయం సమృద్ధి అంటే అత్యధిక ఉత్పత్తి , వినియోగంతో దేనికీ లోటు లేకుండా ఉండడం, స్వావలంబన అంటే ఎవరి మీద ఆధారపడకుండా ఉండడం, స్వపరిపాలన అంటే స్వయంగా గ్రామస్తులు తమ పరిపాలనను తామే నిర్వహించుకోవడం అని అర్థం.




గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రారంభించిన గ్రామ సచివాలయాల్లో నియమించబడిన ఒక లక్ష 27 మంది వలంటీర్లు , 11 రకాల ఉద్యోగస్తులు ప్రజా సేవకు అంకితం కావడానికి ఇది ఒక గొప్ప సదవకాశం. ఇటువంటి ప్రయోగం దేశంలోనే ప్రథమం.

గ్రామ స్వరాజ్యం అంటే ప్రతి గ్రామం తన ప్రాథమిక అవసరాల విషయంలో పొరుగు గ్రామాల మీద ఆధార పడకుండా స్వయం పోషకంగా ఉంటూ, మిగిలిన అనేక అవసరాల విషయంలో పరస్పర ఆధారంగా పని చేసే స్వతంత్రమైన ప్రజా ప్రభుత్వంగా వుండాలి. గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమం తాత్కాలిక సూత్రాల పైన కాక, శాశ్వతమైన పునాదుల మీద జరగాలి. స్వాతంత్ర్యం అట్టడుగు నుండి ప్రారంభం కావాలి. ఈవిధమైన సంఘ నిర్మాణం సహజంగా సత్యం, అహింసలపై ఆధారపడి ఉండాలన్నారు గాంధీజీ. సంపూర్ణ స్వరాజ్యం అనేది కుల, మత, వర్గ, ప్రాంత, లైంగిక, వయో తారతమ్యాలకు అతీతంగా పొందే నిజమైన, శాంతియుతమైన, సుఖవంతమైన ఒక జీవన స్థాయి! 'రాజులు, ధనవంతులు కోరుకునే అవసరాలన్నీ నిరుపేదలకు కూడా అందడమే సంపూర్ణ స్వరాజ్యానికి అర్థం' అన్నారు బాపూజీ.

**శక్తి సామర్థ్యాలకు పదును**

ప్రతి మానవుడి జీవితాన్ని వయస్సును బట్టి బాల్యం, కౌమారం, యవ్వనం, వృద్ధాప్యం అని నాలుగు రకాలుగా పేర్కొన్నారు. అదే విధంగా మన విధులు, బాధ్యతల దృష్ట్యా ప్రతి ఒక్కరి జీవితంలో వ్యక్తిగతం, కుటుంబ సంబంధం, వృత్తి పరం, సమాజ సంబంధం అంటూ నాలుగు విభాగాలున్నాయి. ఇవి అన్నీ సక్రమంగా నిర్వర్తించడానికి మనం కొన్ని ప్రత్యేక లక్షణాలను, కొన్ని జీవన నైపుణ్యాలను అలవరచుకోవలసి ఉంటుంది. అవి ప్రధానంగా ఆత్మ విశ్వాసం, వాస్తవిక దృష్టి, అవసరాకనుగుణంగా స్పందిం

పిరికితనం మనిషిని శక్తిహీనుణ్ణి చేస్తుంది, ఆత్మవిశ్వాసం శక్తికి ఉత్సాహాన్ని జోడించి విజయపథం వైపు నడిపిస్తుంది



చడం, సృజనాత్మకశక్తి, స్వయంనిర్ణయశక్తి, స్పష్టమైన ఆలోచనా విధానం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నిధులను, విధులను, సమయాన్ని చక్కగా నిర్వహించ గలగడం, ప్రవర్తన నియమాలకు, వ్యక్తిత్వవిలువలకు కట్టుబడి ఉండడం, స్వీయ క్రమశిక్షణ, సమదృష్టి, సేవా తత్పరత, భాషా నైపుణ్యం, చేసే పనిపట్ల గౌరవం, అంకిత భావం మొదలైన శక్తిసామర్థ్యాలను మెరుగుపరచుకుంటే ఎవరికైనా, ఏ రంగంలోనైనా, ఏ స్థాయిలోనయినా విజయం తథ్యం!

ప్రతి వలంటీరు మొదట వారికి సంబంధించిన గ్రామ సచివాలయాల గురించి, స్థానిక స్వపరిపాలనా సంస్థలైన, పంచాయితీలు, మునిసిపాలిటీల గురించి అర్థం చేసుకోవాలి. వాటి విధులను, బాధ్యతలను అవగాహన చేసుకోవాలి.

**ఐదు విభాగాలు–29 అంశాలు**

పంచాయితీలు స్వయం పాలనా సంస్థలుగా పని చేయడానికి అవసరమైన అధికారాలను శాసనం ద్వారా కల్పిస్తూ రాజ్యాంగం 11వ అనుసూచికలో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించిన పథకాలను స్వయంగా రూపొందించుకొని, అమలు చేసుకొనే అధికారం పంచాయతీ సంస్థలకు కల్పించబడింది. ఇవి సహజ వనరులకు సంబంధించిన ఐదు విభాగాలు. అవి: భూమి, నీరు, పశు పక్ష్యాదులు, వృక్ష సంపద, మానవ సమాజం. ఒక్కొక్క విభాగంలో తిరిగి అనేక అంశాలుంటాయి. వాటిని పరిశీలిద్దాం.

**1. భూమి, నీరు, వృక్ష సంపద అభివృద్ధి**

1. వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
2. భూమి అభివృద్ధి, భూ సంస్కరణల అమలు, భూముల ఏకీకరణ, భూసార సంరక్షణ
3. చిన్నతరహా నీటి పారుదల, నీటి నిర్వహణ, అభివృద్ధి
4. సామాజిక అడవుల్లో, చేలల్లో చెట్ల పెంపకం

**2. పాడి పశువుల అభివృద్ధి**

1. పశు పోషణ, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
2. మత్స్య పరిశ్రమ
3. ఇంధనం, పశుగ్రాసం

**3. ప్రజలందరికీ ఉపాధి హామీ**

1. చిల్లర అటవీ ఉత్పత్తులు
2. లఘు పరిశ్రమలు, ఆహార పదార్థాలను ప్రాసెస్ చేయటం.
3. ఖాదీ, గ్రామ, కుటీర పరిశ్రమలు

**3. ప్రజలందరికీ విద్యావకాశాలు**

1. విద్యారంగం: ప్రాథమిక, సెకండరీ పాఠశాలలు
2. సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య
3. వయోజన విద్య, అనియత విద్య
4. గ్రంథాలయాలు
5. సాంస్కృతిక కార్యక్రమాలు

**5. ప్రజారోగ్యం**

1. ఆరోగ్యం, పారిశుధ్యం, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, చికిత్సాలయాలు
2. కుటుంబ సంక్షేమం
3. స్త్రీ, శిశు అభివృద్ధి
4. మంచి నీరు

**6. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సాధికారత**

1. సాంఘిక సంక్షేమం, వికలాంగుల, బుద్ధి మాంద్యంగల వారి సంక్షేమం

**సముద్రం మీద వచ్చే అలల మాదిరి తేలిపోయే ఆలోచన కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు**

2. బలహీన వర్గాల, ప్రధానంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ జాతుల సంక్షేమం

**7. ప్రజా సౌకర్యాల కల్పన**

ఎ. రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, ఫెర్రీలు, జల మార్గాలు, ఇతర రాకపోకల సాధనాలు

బి. గ్రామీణ విద్యుదీకరణ, విద్యుచ్ఛక్తి పంపిణీ

సి. గ్రామీణ గృహ నిర్మాణం

డి. పేదరిక నిర్మూలన కార్యక్రమాలు

ఇ. పౌర సరఫరాల వ్యవస్థ

ఎఫ్. మార్కెట్లు, సంతలు

జి. సామాజిక విపత్తుల నిర్వహణ

సామాజిక కార్యకర్తల సేవలు ఎంతో విలువయినవి. ముఖ్యంగా గ్రామ సచివాలయ వలంటీర్లుగా పనిచేసే సామాజిక కార్యకర్తలు ప్రజల దైనందిన జీవితంలో ఎన్నో విలువయిన మార్పులు తేవడానికి బాధ్యత వహిస్తారు. అందువల్ల వలంటీర్లకు వేతనాల కంటే ఎంతో విలువయిన మానసిక సంతృప్తి లభిస్తుంది. ప్రతి రోజూ, ప్రజల కోసం, ప్రజలతో కలసి, ప్రజల పనిచేసే ఒక ప్రత్యేకమయిన ఉద్యోగ బాధ్యత ఇది. దీని ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా, తమ చేతుల మీదుగా, తమ గ్రూపు కుటుంబాల సభ్యులకు అందించే సదవకాశం వలంటీర్లకు వున్నది.

సామాజికసేవ నేడు మానసిక తృప్తితో పాటు, ఉపాధికి చక్కటి అవకాశంగా, కూడా నిలుస్తున్నది. నిరక్షరాస్యత, బడి నిలిపివేత, ఉన్నత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన, స్త్రీ, పురుష వివక్ష, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, సుస్థిర వ్యవసాయం, పశుపోషణ, మౌలిక వసతుల కల్పన, వలసల నివారణ, బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాల నేరస్తులు, మహిళల హక్కులు, వెనుక బడిన కులాల, వర్గాల హక్కులు, ఆత్మహత్యల నివారణ, ప్రజా చైతన్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, మద్యపాన నిషేధం, అంటరానితనం మొదలగు ఎన్నో విభాగాలలో సామాజిక మార్పును తీసుకొచ్చే బృహత్తర బాధ్యత ఈ స్వచ్ఛంద



సేవకులదే (వలంటీర్లదే). వలంటీర్లు తమ గ్రూపులోని కుటుంబ సభ్యుల మధ్య నమ్మకం, ఐకమత్యం, క్రమశిక్షణ, జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించాలి. అప్పుడే వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ఆశించే లక్ష్య సాధన సులభ సాధ్యమవుతుంది.

**గురజాడ గీతం అనుసరణీయం**

వలంటీర్లు తమ ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మొదట గ్రామ స్వరాజ్య సాధనకై నిర్దేశించబడిన లక్ష్యాలను, కార్యక్రమాలను, పథకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలి. ప్రతి గ్రామ వలంటీరు తమకు కేటాయించిన 50 కుటుంబాల అభివృద్ధి, సమానత్వం, శాంతి, సాధికారతకు కృషి చెయ్యాలి. అవినీతికి, బంధుప్రీతికి, లంచగొండితనానికి తావివ్వకుండా, ప్రతి పనిని పారదర్శకంగా చెయ్యాలి.

ఈ విషయంలో గురజాడ గారి "దేశభక్తి" గేయం ప్రతి క్షణం, ప్రతి ఒక్కరికీ అనుసరణీయం. మనుషులుగా మనం ఏం చేయాలి? ఎందుకు చేయాలి? ఎవరి కోసం చేయాలి? ఎవరితో కలిసి పని చేయాలి? ఎలా చేయాలి ? అన్న ప్రతి




ప్రశ్నకు ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యేరీతిలో సామాన్య వాడుక బాషలో తెలియజెప్పిన నిత్య నూతన సందేశం గురజాడ గీతం !

'దేశమంటే మనుషులు' అని, 'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడు'తుందని ప్రశ్నించారు. 'తిండి కలిగితే, కండగలదోయ్, కండగల వాడే మనిషోయ్' అన్నారు. 'పాడి పంటలు పొంగి పార్లే దారిలో పాటు పడా'లని, తొందరగా కళలెల్ల నేర్చుకొని, దేశీ సరుకులు నింపమన్నారు. 'సొంత లాభము కొంత మానుకొని, అన్న దమ్ముల వలెను జాతులు, మతములన్ని మెలగవలేనోయ్' అన్నారు. అందుకే గురజాడ గారి అడుగు జాడ లే మన అందరికి శిరోధార్యం.

ప్రతి ప్రభుత్వము, ప్రజలతో పాటు, ప్రజా సంఘాలను, స్వచ్ఛంధ సంస్థలను, పత్రికలను, కార్పొరేట్ విద్యా, వైద్య సంస్థలను, యూనివర్శిటీలను, కర్మాగారాలను, సినీ ప్రముఖులను, సంస్థలను, ఎన్.ఆర్.ఐ లను కలుపుకొని సమిష్టి కృషి జరపవలసిన అవసరముంది. అందరూ తమ వంతు బాధ్యతను కొన్ని అంశాలలో కానీ, పంచాయతీ వారీగా గాని పంచుకోవాలి. వారి వారి శక్తి, సామర్థ్యాలు, నైపుణ్యాల మేరకు పని విభజన, పంచాయతీల విభజనతో సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి. అప్పుడు సంక్షేమంతో పాటు, నైపుణ్యాల సౌకర్యాల అభివృద్ధి, ప్రజా సాధికారత సుసాధ్యమవుతుంది.

ప్రజలను సహ భాగస్వామ్యులను, ఆడ, మగను సమ భాగస్వామ్యులను చేయాలి. కుల, మత, వర్గ, ప్రాంతీయ, రాజకీయ విభేదాలకు అతీతంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందాలి. పంచాయితీలలో వ్యక్తిగత, కుటుంబ, గ్రూపు స్థాయిలలో వలంటీరు గ్రూపుల ద్వారా ప్రజలను పరస్పర సహాయ, సహకార సంఘాలుగా ఏర్పాటు జరగాలి.

వీటి ద్వారా వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల కేంద్రాలను, పశువుల దాణా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దూడల పెంపకం, చేపల పెంపకం, ప్రాంతీయ కాంట్రాక్టుల నిర్వహణకై ఉపాధి కల్పనా కేంద్రం, చేతి వృత్తుల కేంద్రం, పంచాయతీ కో-ఆపరేటివ్ స్టోరు, పంచాయతీ కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలైన అన్ని రకాల ఏర్పాట్లతో అధికార వికేంద్రీకరణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతాయి.

గ్రామ పంచాయతీలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్నీ కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. లేని పక్షంలో ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితమై పోతాయి. అందుకే మన సంకల్ప సాధనకు సమిష్టిగా కదులుదాం ... ఆశించిన లక్ష్యాలను సాధిద్దాం.

(వ్యాస రచయిత్రి సంఘ సేవకురాలు. చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందినవారు. మొబైల్ నంబర్: 9908174222)

■

చెలిమిని మించిన కలిమి లేదు, సంతృప్తిని మించిన బలిమి లేదు

# గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షణ !

- ఫక్రున్నీ




**వా**తావరణంలో మార్పుల వలన ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనడానికి వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలలో అనుసరణీయ పద్దతులను గ్రామాలలో తీసుకురావడానికి 'క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్'ను అనంతపురం జిల్లాలోని గుడిబండ, నల్లమాడ మండలాలలో 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) అమలు చేస్తున్నది.

**ఈ ప్రాజెక్ట్‌లో చేపట్టే ముఖ్య కార్యక్రమాలు**

1. భూసార సంరక్షణ, నీటి సంరక్షణ పద్ధతులను పాటించడం
2. సామాజిక భూములు, ఉమ్మడి ప్రదేశాలు, రైతుల పొలాల్లో మొక్కలు పెంచడం
3. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సమగ్ర వ్యవసాయ విధానాలను పాటించడం
4. ఒకే రకమైన పంటలను కాకుండా వివిధ రకాల పంటలను పండించడం
5. మహిళలు, పిల్లలు, వృద్దులలో పోషకాహారం పెంపుదలకు వారి దైనందిన ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పు దినుసులు తప్పక వుండేలా చూడడం
6. చిరుధాన్యాలు, నవధాన్యాల వినియోగం, పెరటి తోటల పెంపకం
7. పశువులకు, సన్న జీవాలకు కావలసిన మేతను పెంచడం
8. బయోగ్యాస్, పొగ రాని పొయ్యిలను వినియోగించడం, తక్కువ విద్యుత్‌తో ఎక్కువ వెలుగునిచ్చే బల్బులను వాడడం
9. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం, వ్యర్థ పదార్థాల పునర్వినియోగ పద్దతులను పాటించడం
10. ప్రజా సంస్థలైన గ్రామ పంచాయతీ, రైతు సంఘాలు, రైతు సహకార సంఘాలు, మహిళా గ్రామైక్య సంఘాలను, పాఠశాల విద్యార్థులను చైతన్యపరచి పై కార్యక్రమాలను ఈ సంస్థల సహకారంతో అమలు చేయడం.

ఈ ప్రాజెక్ట్ లో భాగంగా గ్రామ సచివాలయ సిబ్బందికి, అంగన్వాడి కార్యకర్తలకు, ఆశావర్కర్లకు క్లైమేట్ ఛేంజ్ గురించి గుడిబండ, నల్లమాడ మండలాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిషత్ అధికారి ముఖ్య అతిధిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి పంచాయతి





నుండి గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

**శిక్షణ కార్యక్రమంలో చర్చించిన ముఖ్యాంశాలు**

వాతావరణంలో వివిధ రకాల మార్పులు, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్మూలన మొదలైన ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలలో గ్రామ సచివాలయ సిబ్బంది తమ వంతుగా



అందించవలసిన సహకారం గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. సోలార్ లైట్లు, బల్బుల పంపిణి వంటి గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో గ్రామ సచివాలయ సిబ్బంది భాగాసామ్యం ఉండాలని, వ్యవసాయ పరంగా రైతుల పొలాల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (జడ్ బి ఎన్ ఎఫ్) కార్యక్రమాలను చేపట్టడం, గట్లపైన మొక్కల పెంపకం, విభిన్న పంటలకు ప్రోత్సాహం, భూసార పరీక్షల నిర్వహణ, వ్యవసాయ అనుబంధ రంగమైన పాడి పరిశ్రమాభివృద్ధి మొదలైన కార్యక్రమాలను సక్రమంగా, సమర్థంగా నిర్వహించడంలో గ్రామ సచివాలయ అధికారులు, వెటర్నరీ అధికారులు భాగస్వామ్యం వహించాలని సమావేశం అభిప్రాయపడింది. ఇంతేకాకుండా ఐ సి డి ఎస్ సిబ్బంది అయిన అంగన్ వాడి కార్యకర్తలతో, ఆశా వర్కర్స్ తో క్లైమేట్ చేంజ్ గురించి, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను నిర్మూలించడానికి వారి తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత గురించి చర్చించడం జరిగింది. ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలలో వారు అందించవలసిన సహాయ సహకారాల గురించి, మహిళలలో, వృదులలో పోషకాహార లోపం నియంత్రణ, పెరటి తోటల పెంపకంలో వారి బాధ్యతల గురించి సమావేశం చర్చించింది. పెరటి తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఒక కిచెన్ గార్డెన్ కిట్‌ను ఇవ్వడం జరిగింది.

సేంద్రీయ ప్రద్దతుల గూర్చి, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గూర్చి సమావేశంలో ప్రయోగ పూర్వకంగా ప్రదర్శించి చూపడం జరిగింది.

■



# గ్రామీణ పేదలకు వ్యాపార సహకారం !

– బి. శ్రీలత

**20**20 జనవరి 31వ తేదిన సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండల సమాఖ్యలకు చెందిన పదాధికారుల (ఆఫీస్ బేరర్లు... ఓబీలు) సమావేశం సంగారెడ్డిలో జరిగింది. ఈ సమావేశంలో ఎ పి డి, డి పి ఎం లు, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో జరుగుతున్న ఎస్ వి ఇ పి కార్యక్రమాన్ని గురించి నారాయణఖేడ్, మానూర్, కల్హేర్ మండలాల ఓబీల సహాయంతో వివరించడం జరిగింది. గ్రామాలలో చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా విస్తరింప జేయడానికి ఆసక్తిచూపే ఎస్ హెచ్ జి సభ్యులను లేదా వారి బంధువులను గుర్తించి వారికి అనువైన వ్యాపార ప్రణాళికను తయారు చేసి ఎస్ హెచ్ జి ల ద్వారా డబ్బులు అందించే ప్రణాళికలను సి ఆర్ పి – ఇ పి లు రూపొందిస్తారు.

గ్రామంలోని నిరుపేదలు తమ రోజువారీ ఆదాయాన్ని పెంచుకోవటానికి వారితో సన్న, చిన్నకారు వ్యాపారాలను ప్రారంభింపజేస్తారు. వారు అప్పటికే ఏదైనా వ్యాపారాన్ని సాగిస్తుంటే ఆ వ్యాపారాన్ని మరింత పెంపొందించడానికి తోడ్పాటు అందిస్తారు.

ఇప్పటికే సి ఆర్ పి – ఇ పి ల ఎంపిక పూర్తయింది. వారికి కొన్ని రోజుల్లో శిక్షణ ఇచ్చి వారిని గ్రామాలలో వ్యాపార ప్రణాళికలు తయారు చేయటానికి పంపిస్తారు. ఎంపికచేసిన సి ఆర్ పి – ఇ పి ల జాబితాలను ధృవీకరిస్తూ మండల ఓబీ లు సంతకాలు చేశారు. ■



విద్య బాల్యానికి మాత్రమే పరిమితం కాదు, నేర్చుకోవలసినవి నిరంతరం అనంతంగా వుంటూనే వుంటాయి

# ఆంధ్రప్రదేశ్ రైతులకు సాంకేతిక సహకారం!

## సేంద్రియ, సహజ వ్యవసాయంలో సంపూర్ణ శిక్షణ : 11 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం

**వ్య**వసాయ రంగంలో మార్పులు తెచ్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. సేంద్రియ, సహజ వ్యవసాయంలో రాష్ట్ర రైతులకు సాంకేతిక, విజ్ఞాన బదలాయింపు జరగడం వీటిలో కీలకాంశం. రైతులకు తగిన సూచనలు, సలహాలు, శిక్షణ ఇచ్చేందుకు 11 ప్రఖ్యాత వ్యవసాయ సంస్థలతో ఈ ఒప్పందాలు జరిగాయి. ఆయా సంస్థలు మన అన్నదాతలకు సాంకేతికంగా సంపూర్ణ విజ్ఞానం. పంచడంతో పాటు ఆదాయం పెంపు, సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి దోహదపడే అన్ని అంశాల్లోనూ శిక్షణ అందించనున్నాయి. ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కురసాల కన్నబాబు, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ మోపిదేవి వెంకటరమణ, పౌరసరఫరాల మంత్రి శ్రీ కొడాలి నానిల సమక్షంలో సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు కీలక ఒప్పందాలను చేసుకున్నారు.

### రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ జగన్ మాట్లాడుతూ "జూన్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 11,158 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. ఆయా కేంద్రాల్లో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య శాఖలకు సంబంధించిన సహాయకులను ఏర్పాటు చేస్తాం. వీరు రైతులకు ఆయా అంశాల్లో దిశా నిర్దేశం చేస్తారు. తద్వారా రైతులు వ్యవసాయంలో మరింత పురోభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ప్రముఖ సంస్థల సూచనలు, శిక్షణను కూడా రైతులకు అందించనున్నాం" అని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు సీఎం తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతు భరోసా కేంద్రాలు విప్లవానికి దోహదపడతాయన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ సంస్థల సహకారం వ్యవసాయ రంగానికి ఎంతో కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

ఏ సీజన్‌లో అయినా పంటలు వేసేముందే కనీస మద్దతు ధరలు ప్రకటించనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. దీనివల్ల మార్కెట్‌లో పోటీ ఏర్పడి మంచి ధర వస్తుందన్నారు. అప్పటికీ రైతుకు నష్టం వస్తే ప్రభుత్వమే రైతుభరోసా కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేస్తుందని సీఎం చెప్పారు. అన్నదాతకు సాయం చేయడంలో ఆకాశమే హద్దుగా ఈ కేంద్రాలు పని చేస్తాయన్నారు. ఇక వ్యవసాయ మార్కెటింగ్ రంగంలోనూ కీలక సంస్థలతో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని శ్రీ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. మంత్రి కన్నబాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతు భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషించనున్నాయని చెప్పారు. కాగా ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకునేందుకు వచ్చిన ఆయా సంస్థల ప్రతినిధులకు రైతు భరోసా కేంద్రాల గురించి అధికారులు వివరించారు. ప్రతినిధులు మాట్లాడుతూ... రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి నిర్ణయమని, దీనివల్ల రైతులకు క్షేత్రస్థాయిలో మేలు జరుగుతుందని కొనియాడారు.

### ఒప్పందాలు చేసుకున్న సంస్థలు ఇవే...

స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మానేజ్‌మెంట్, సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్, సెంట్రల్ ఫెర్టిలైజర్ క్వాలిటీ అండ్ ట్రైనింగ్ సెంటర్, నేషనల్ సీడ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్, నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, సదరన్ రీజినల్ యానిమల్ డిసీజెస్ ఇనిస్టిట్యూట్, యానిమల్ హెల్త్ అండ్ వెటర్నరీ బయోలాజికల్, ఐసీఏఆర్ – సీఐఎఫ్ఏ.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

■

# ఎఫ్ పి ఓ ల కొత్త సి ఇ ఓ లకు 'మాస్' శిక్షణ!

– పరిమి గంగాధర్

**అ**నంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) ఆధ్వర్యంలో వివిధ ప్రాజెక్ట్‌ల క్రింద నిర్వహిస్తున్న 15 వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు క్రొత్తగా ముఖ్య కార్య నిర్వాహణాధికారులను (సి ఇ ఓ లను) ఇటీవల నియమించడం జరిగింది. వీరు వవ్యసాయం, మార్కెటింగ్‌లలో పట్టభద్రులే కాకుండా ఆయా రంగాలలో వారికి తగిన అనుభవం కూడా వున్నది.

వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్ పి ఓ ల) ఏర్పాటు, బలోపేతం, సుస్థిరాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా వీరికి రైతుల ప్రస్తుత స్థితిగతులను



గురించి, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల గురించిన మౌలికాంశాలపై అవగాహన కోసం 'మాస్' మూడు వారాల పాటు క్షేత్రస్థాయి అవగాహన పర్యటన, శిక్షణ నిర్వహించింది. 'మాస్' ఎఫ్ పి ఓ ఇంక్యుబేషన్ సెంటర్లో వారం రోజుల పాటు పూర్తి శిక్షణ, రెండు వారాలపాటు క్షేత్ర స్థాయి అవగాహన కార్యక్రమాన్ని 'మాస్' నిర్వహించింది.

**ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు**

- రైతు ఉత్పత్తిదారుల సంఘాలపై ముఖ్య కార్య నిర్వాహకులకు నిర్మాణాత్మకమైన అవగాహన కలిగించడం, పరిపాలన, యాజమాన్య పద్దతులు తెలియపర్చడం.
- ముఖ్య కార్యకార్యనిర్వాహకుల విధులు, బాధ్యతలు ; రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, బలోపేతం, సుస్థిరాభివృద్ధిలో మాస్ సంస్థ పాత్ర. వీరిని నియమించిన రైతుఉత్పత్తిదారుల సంఘాల ప్రాథమిక సమాచారం
- ప్రస్తుతం అమలు అవుతున్న కార్యక్రమాలపై అవగాహన కలిగించడం
- వారి నడవడిక, నేర్చుకొనే విధానం, ముఖ్య కార్య నిర్వాహకులుగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను నిర్వహించే విధానం అంచనా, తోడ్పాటు అందించడం

రెండు రోజుల అవగాహన శిక్షణా కార్యక్రమం 2020 ఫిబ్రవరి 10 నుండి 11 వరకు మహిళాభివృద్ధి సొసైటీ' రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఇంక్యుబేషన్ సెంటర్ నందు జరిగింది. దీనికి అనంతపురము, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో వివిధ ప్రాజెక్ట్‌ల క్రింద అమలు అవుతున్న 14 రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుండి 14 మంది ముఖ్య కార్యనిర్వాహకులు హాజరయ్యారు.

రెండు రోజుల అవగాహన శిక్షణా కార్యక్రమములో భాగంగా వీరికి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆవశ్యకత, రాష్ట్రములలో, దేశంలో వాటి ప్రస్తుత పని తీరు, విజయవంతంగా అమలు అవుతున్న సంఘాల గురించి వివరించడం జరిగింది. మాస్ సంస్థ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసిన తీరు, వివిధ ప్రాజెక్టుల క్రింద విజయవంతంగా అమలు అవుతున్న తీరు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, బలోపేతం, సుస్థిరతకు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు ఇస్తున్న తోడ్పాటును వివరించడం జరిగింది.

రైతు ఉత్పత్తిదారుల సంఘం అంటే ఏమిటి అనే ప్రాథమిక





అంశం నుంచి దాని ప్రత్యేకతలు, ముఖ్య కార్యనిర్వాహకుల విధులు, బాధ్యతలు, సభ్యులను చేర్చే వివిధ పద్దతులు, వారికి కేటాయించిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రాథమిక సమాచారం, ప్రస్తుతం అమలు అవుతున్న కార్యక్రమాలపై అవగాహన, వ్యాపారం చేయు ఉత్పతులపై ఆ రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సాధ్యాసాధ్యాల అమలు ప్రణాళిక తయారు చేయడంపై అవగాహన కల్పించడంతో పాటు వారికి కేటాయించిన రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో క్షేత్రస్థాయిలో తోడ్పాటు అందించడానికి రైతు ఉత్పత్తిదారుల సంఘం వారీగా మాస్ తరుపున అనుభవము గల వారిని నియమించారు. ■

## పాఠశాలల ప్రహరీ గోడలపై మహనీయుల చిత్రాలు, విశిష్ట సందేశాలు !

'అరబిందొ ఫార్మా ఫౌండేషన్ ' సహకారంతో 'మహిళా అభివృద్ధి సొసైటీ' ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పీలేరు మండలంలోని పరిషత్ ప్రాథమిక పాఠశాలల, బైపాస్ రోడ్ (తెలుగు)లలో ప్రహరీ గోడల పైన శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీతల చిత్ర పటాలను చిత్రీకరించారు. ఈ చిత్రాలను చూసి ఆ పాఠశాలలలో చదువుతున్న బాల బాలికలు, ఉపాధ్యాయులు, ప్రజలు ఆ మహనీయుల గురించి చర్చించి, విశ్లేషించి మానసిక వికాసం పొందుతున్నారు. ఈ పాఠశాలలో 16 చిత్రపటాల చిత్రీకరణకు రూ. 30000/- ఖర్చు చేశారు. ఈ చిత్ర పటములను చూసి పిల్లలు ఆ నాయకులు చేసిన సేవలను, ఆవిష్కరణలను గురించి మరింత నేర్చుకోగలుగుతున్నారు. ఈ కార్యక్రమాన్ని పీలేరు మండలంలోని 12 పాఠశాలలో ఈ విధమైన చిత్రపటాలను పిల్లలకు ఉపయోగకరంగా ఉపాధ్యాయుల సలహా మేరకు గీయించడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు అరబిందొ ఫార్మా ఫౌండేషన్ వారికీ, మహిళా అభివృద్ధి సొసైటీ వారికీ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ■






# ప్రాజెక్ట్ పర్యవేక్షణాధికారుల క్షేత్ర సందర్శన!

– భవాని.ఎల్

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జి హెచ్ ఎం సి) పరిధిలో మహిళాభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న 'మార్పు' కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించడంకోసం బిఎంజిఎఫ్ నుండి శ్రీమతి యామిని అనిమావిలాస్ 2020 ఫిబ్రవరి 3 వ తేదీన క్షేత్ర పర్యటనకు వచ్చారు. వారికి మార్పు కార్యకర్తలు, సమాఖ్య లీడర్లు తెలుగు సంప్రదాయ పద్ధతిలో కుంకుమ బొట్టుతో, ఆకుకూరల గుచ్ఛంతో స్వాగతం పలికారు.



స్వాగత కార్యక్రమం తరువాత శ్రీమతి యామిని గర్భిణులు, బాలింతల భర్తలతో మాట్లాడుతూ మొదటగా ఈ ప్రాజెక్ట్‌ను గ్రామాలలో కాకుండా పట్టణంలోని వాడ:లలో చేయడానికి గల కారణాలను వారికి వివరించారు. ఆరోగ్య కార్యకర్తలు గృహసందర్శనలో భాగంగా వారికి జెండర్, పోషణకు సంబంధించిన విషయాలమీద అవగాహన కలిగించిన తరువాత వారిలో (భర్త ) వచ్చిన మార్పు గురించి ప్రశ్నించారు. మష్ గర్భిణి అయిన తన భార్యకు ఇంటి పనులలో కొంచెం సహాయం చేస్తున్నానని, బాలింత భర్త అయిన రాజు ఐఎఫ్ఎ మందులు తీసుకునేలా చూసుకుంటున్నానని, సలీం గర్భిణి అయిన తన భార్య తనతో పాటు కలసి భోజనం చేసేలా చూస్తున్నానని చెప్పారు. ఇదివరకు తోడు వెళ్ళేవాళ్ళం కాదు, కానీ ఇప్పుడు వారికి తోడుగా వెళుతున్నామని చెప్పారు.

శ్రీమతి యామిని ఈ ప్రాజెక్ట్ ఇక పై ఎలా ముందుకు సాగాలనుకుంటున్నారని వారిని అడిగి వారి సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. ఇకముందు ఈ ప్రాజెక్ట్ ఇతర స్లంలలో , ఇతర రాష్ట్రములలో ఏవిధంగా ప్రవేశ పెట్టవచ్చు అన్న విషయాలు వారితో చర్చించారు. ఈ చర్చలో వారు ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకొని వెళ్ళటంలో వారి బాధ్యతగా కుల సంఘాలలో, యువ సంఘాలలో, వారి స్నేహితులకు, తెలిసిన వారికీ వివరించడం ద్వారా సుస్థిరతను సాధించవచ్చు నని చెప్పారు. ఆ అంశాలు తనకు చాలా తృప్తి యిచ్చాయని శ్రీమతి యామిని చెప్పారు.

తరువాత బాలింతలు కూడా వారిలో వచ్చిన మార్పు గురించి మాట్లాడారు. జెండర్‌కు సంబంధించిన సమస్యలు వున్న మహిళలతో కూడా మాట్లాడారు. మార్పు కార్యకర్తలు కూడా వారు మార్పు కార్యకర్తలుగా మారటానికి గల కారణాలను వివరించారు. వాడలలోని సమాఖ్యలలో వచ్చిన మార్పు (ఉదాహరణకు జెండర్ కమిటీ, పోషణ కమిటీ) ఏర్పాటు, వాటి బాధ్యత), స్లంలో కుటుంబ (జెండర్) సమస్యలను ఏవిధంగా పరిష్కరించారో సమాఖ్య మహిళలు వివరించారు.

ఆ తరువాత శ్రీమతి యామిని, మార్పు సిబ్బందితోట కలసి బస్తి దవాఖానాను సందర్శించి డాక్టర్ శ్రీమతి జువారీయను కలసి ప్రాజెక్ట్ విషయాలు అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్నం మలక్‌పేట నల్గొండ క్రాస్ రోడ్డు జిహెచ్ఎంసి పార్క్‌లో సమావేశం జరిగింది. అక్కడ, అజాంపుర యుపిహెచ్‌సి డాక్టర్ అనూరాధ , శాలివాహననగర్ యుపిహెచ్‌సి డాక్టర్ వీణ, యుసిడి పీఓ, శ్రీనివాస్ సిఓ విజేంద్ర, సైదాబాద్ ఏరియా కార్పొరేటర్ శ్రీమతి స్వర్ణలత గారు వచ్చారు. మొదటగా అజాంపుర యుపిహెచ్‌సి డాక్టర్ అనూరాధ గారు మాట్లాడుతూ మా ఆరోగ్య సిబ్బంది (ఆశా, ఎఎన్ఎం) లు వున్నా రెండు సంవత్సరాల నుంచి



మాస్ ఆరోగ్య కార్యకర్తలు ఉండటం వలన తమకు చాలా సహాయం జరిగింది. ఎర్లీ రిజిస్ట్రేషన్‌లో గాని ఇమ్యూనైజేషన్‌లో గాని చాలా సహాయం చేశారు. వీరు ప్రతి గర్భిణి, బాలింతల దగ్గరకు వెళ్లి ఆరోగ్యం గురించి బాగా అవగాహన కల్పించారు. నిజంగా మా ప్రాంతంలో ఉన్న గర్భిణులు, బాలింతలలో వారి ఆరోగ్యంపట్ల, పోషణ పట్ల చాలా అవగాహన వచ్చిందని తప్పకుండా ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు.

సైదాబాద్ ఏరియా కార్పొరేటర్ స్వర్ణలత గారు మాట్లాడుతూ తాను మాస్ వారి అన్ని కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొంటానని, ఎందుకంటే వీరి కార్యక్రమాలు చాలా బాగుంటాయని అవి అందరికి అవగాహన కల్పించే విధంగా ఉంటాయని చెప్పారు. మహిళల్లో రక్తహీనత చాలా ఉందని, అందులో గర్భిణులకు, బాలింతలకు ఇంకా ఎక్కువ ఉందని అయితే మాస్ ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజూ వారి ఇండ్లకు వెళ్లి వారి ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం, తమ సలహాలను వారు ఎలా పాటిస్తున్నాది తిరిగి తెలుసుకుంటుండడం చాలా బాగుందని తెలియజేశారు. మహిళలో రక్తహీనత తగ్గడానికి ఆరోగ్యం కోసం మనకున్న పది ఆహార సమూహాలలో కనీసం ఐదు రకాలు తీసుకోవాలన్న విషయం నాకు మాస్ వారి పోస్టర్‌ల ద్వారా తెలిసింది. నేను కూడా ఆ స్టికర్‌లను వంట గదిలో పెట్టుకొని నేను కూడా అలా పాటించడం జరుగుతుందని చేప్పారు. అలానే ఈ ఆరోగ్య పోషణ అంశాల మీద ఇంకా గర్భిణులు, బాలింతలలో మార్పు రావలసి ఉందని అందుకే ఈ ప్రాజెక్ట్ ఇంకా ముందుకు తీసుకోని వెళ్లాలని కోరారు.

డాక్టర్ వీణగారు మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు ఐఎఫ్ఎ మందులు, రక్త పరీక్షల ఆవశ్యకత గురించి ఎంఎఎస్ హెచ్ఎఫ్‌లు చాలా బాగా అవగాహన కల్పించడం వలన వారందరు (పిఎల్‌డబ్ల్యు) వచ్చి టెస్ట్‌లు చేయించుకుంటున్నారని తెలియజేశారు. అందుకని ప్రాజెక్ట్ పొడిగింపు ఉంటే చాలా బాగుంటుందని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

సంఘ సభ్యురాలు యశోద గారు మాట్లాడుతూ మా కోడలు మొదటిసారి గర్భిణిగా ఉన్నప్పుడు అన్నిటికి నేనే తీసుకోని వెళ్లేదాన్ని. మా బాబు పట్టించుకునేవాడు కాదు అయితే మాస్ సభ్యులు మా బాబుకి కూడా అవగాహన కల్పించినప్పటినుండి, ఈసారి తానే ముందుండి తన భార్య ఆరోగ్యంకోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాడని తెలియజేసింది.

తరువాత ఆరోగ్యకార్యకర్తలు తమతమ అనుభవాలను వారి పరివర్తనలో వచ్చిన మార్పును సమాజంలో వారికి వచ్చిన గుర్తింపును గురించి మాట్లాడారు. అందరి అభిప్రాయాలను, అనుభవాలను విన్న యామిని గారు చివరగా మాట్లాడుతూ అందరికి చాలా ధన్యవాదాలని, నిజంగా మీరందరు చాలా బాగా పని చేశారని ఇక్కడ తాను విన్న చూసిన ప్రతి విషయాన్ని తమ పై అధికారుల దృష్టికి తప్పకుండా తీసుకువెళతానని చెప్పారు.

ఈ సందర్భనలో శ్రీమతి కళామణిగారు, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి పద్మావతి గారు, సి బి స్పెషలిస్ట్ కామాక్షి గారు జిహెచ్ఎంసి ఫీల్డ్ సిబ్బంది (ప్రాజెక్ట్ ఆఫీసర్, మెంటర్లు, ఆరోగ్య కార్యకర్తలు) తదితరులు పాల్గొన్నారు. ■



స్వార్థం లేకుండా వుండడమే అన్ని నీతులలోకి గొప్పనీతి. స్వార్థంతో కూడిన ప్రతి పనీ ప్రగతిని అడ్డుకునేదే

# మూడు రాష్ట్రాలలో ముందున్న చిత్తూరు ఎఫ్.పి.ఓలు !

– డాక్టర్ ప్రహల్లాద

**జ**ర్మని వారి 'హరిత వినూత్న కేంద్ర' పథకం (జిఐసి) లో భాగంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటై, వివిధ రకాల కార్య క్రమాలను చేపడుతున్నాయి. ప్రస్తుతం మూడు రాష్ట్రాలలోని వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలను జర్మనీకి చెందిన సహకార రంగ నిపుణులు హేమ్మెన్ గారు, శ్రీ ధనుంజయ గారు ఫిబ్రవరి 11 నుండి 13 వరకు రాష్ట్రాల వారీగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, సిబ్బందితో కలసి అధ్యయనం చేశారు. ముఖ్యంగా రైతు సంఘం వయస్సు, సభ్యులు (మహిళలు,



పురుషులు), సంస్థాగత నిర్మాణం, (రైతు సంఘం, గ్రామ రైతు సంఘం, మండల ఎఫ్.పి.ఓల మధ్య సంబంధం), చేపట్టిన కార్యక్రమాలు, పుస్తక నిర్వహణ, వ్యాపార కార్యక్రమాలు, వాటా ధనం, సుస్థిరతకు సంబంధించిన వివిధ అంశాలను వారు ఈ అధ్యయనంలో చర్చించారు. చిత్తూరు జిల్లా నుండి మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం, పలమనేరు రైతు సంస్థల నుండి సంస్థ ప్రతినిధులు, సిబ్బంది హాజరై మండలములలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

అనంతరం ఫిబ్రవరి 14వ తేదిన ప్రాజెక్టు అమలు సంస్థల (మాస్, ఏ ఎఫ్ సి) అధికారులతో అధ్యయన అంశాలను చర్చించారు. మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) నుండి ఈ.డి. శ్రీ మధుమూర్తి, ప్రాజెక్టు మేనేజరు శ్రీ ప్రహల్లాద పాల్గొన్నారు. మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాలలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో పోల్చినప్పుడు మాస్ ద్వారా చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేయబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వివిధ రకాల వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నాయని, సభ్యులకు అవసరానికి తగిన సేవలు అందిస్తున్నవని కొనియాడారు. ముఖ్యంగా ఈ క్రింది అంశాలలో చిత్తూరు జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ముందున్నట్టు నిపుణులు తెలిపారు.

- గ్రామ రైతు సంఘం, మండల ఎఫ్‌పిఓ స్థాయిలో చాలా మంచి కార్యక్రమాల అమలు
- సంస్థల నెలవారీ సమావేశాలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం
- సభ్యులకు పారదర్శకత , బాధ్యత పెంచుటకు వివిధ వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి సలహాలను అందించడం
- రైతు సమృద్ధి కేంద్రాలను ఏర్పరచి రైతులకు కావలసిన పెట్టుబడులను సరసమైన ధరలకు అందించడం
- ప్రభుత్వంతో సత్సంబంధాలను ఏర్పరచుకొని వివిధ రకాల పథకాలను అందిపుచ్చుకొని సభ్యులకు తోడ్పడడం
- సభ్య రైతుల కూరగాయల మార్కెట్ కోసం రవాణా వాహనాలు కొనుగోలు చేయడం
- నిమ్మనపల్లి లో వరి కొనుగోలు చేసి అమ్మడం
- సంస్థలలో కార్య నిర్వాహక కమిటి సభ్యులు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్ణయాలు చేయడం

జర్మని సహకార నిపుణుల ప్రశంసలను పొందడంతో చిత్తూరు జిల్లాలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో నూతనోత్తేజం కనిపిస్తున్నది. ఆ మంచి పేరు అలాగే కొనసాగే విధంగా సంఘాలవారు వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. ■

అపజయాలను లక్ష్య పెట్టకండి, అవి సహజం; అపజయాలు కూడా జీవితానికి అదొరకమైన అందాన్ని చేకూరుస్తాయి

# క్లిష్ట సమస్యల పరిష్కర్త జనార్దన్ రెడ్డి !

–ఎం.బి.సుబ్రహ్మణ్యం రెడ్డి

**ఆ**శయం,ఆసక్తి, అకుంఠిత దీక్ష, ఆశాభావం, అందరిని కలుపుకుని ముందడుగు వేయించే నాయకత్వ లక్షణం, చదివింది పశువైద్య శాస్త్రమే అయినా క్లిష్ట సమస్యలకు తగు వైద్యంచేసి, సులువైన పరిష్కారాలను వెలికితీసే అవగాహన పాటవం పుష్కలంగా వున్న ఐ ఏ ఎస్ అధికారి శ్రీ బి. జనార్దనరెడ్డి. పుట్టింది రైతు కుటుంబంలో, పెరిగింది నిత్యం సష్టాలు, కడగండ్లు, సమస్యలతో సతమతమయ్యే నాటి గ్రామీణ పేదరిక వాతావరణంలో. అందుకేనేమో శ్రీ జనార్దనరెడ్డికి చక్కని క్రమశిక్షణ,నలుగురిని కలుపుకునిపోయే మనస్తత్వం, కఠిన సమస్యలకు అందుబాటులో సులువైన పరిష్కారాలను వెదికే నైపుణ్యం, ఎంత ఎదిగినా ఒదిగి వుండే మనస్తత్వం అలవడ్డాయి.







1990లో ఐ ఏ ఎస్ లో రాష్ట్రంలోనే మూడవ ర్యాంక్ సాధించి, శ్రీ జనార్దనరెడ్డి పరిపాలనా రంగంలో అధికారిగా ప్రవేశించారు. నల్లగొండలో ఆర్ డి ఓ గా ఆయన ఐ ఏ ఎస్ అధికార ప్రస్థానం ప్రారంభమైంది. తర్వాత నెల్లూరు ఆర్ డి ఓ గా , కరీంనగర్ జిల్లా గృహనిర్మాణ విభాగం డి ఎం గా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ), ఉపాధి కల్పన పి డి గా పనిచేసిన శ్రీ జనార్దనరెడ్డి నెల్లూరు, చిత్తూరు, కృష్ణ, గుంటూరు జిల్లాలలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసి, వరంగల్లు, అనంతపురం జిల్లలలో కలెక్టర్‌గా గురుతర బాధ్యతలు నిర్వహించారు. ఏ పి యు ఎస్ పి, మెప్మా, ఏ పి యు ఎఫ్ ఐ డి సి లలో కీలక పదవులు నిర్వహించిన శ్రీ జనార్దనరెడ్డి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్‌గా, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండి గా, జి హెచ్ ఎం సి కమిషనర్ గా పనిచేసి ప్రస్తుతం తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి (ప్రిన్సిపుల్ సెక్రటరీ) గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

తాను ఏ శాఖలో పనిచేసినా అక్కడి సమస్యలకు సంబంధించిన వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం సాధించి సమస్యను సులువుగా పరిష్కరించి, ప్రజలకు సౌకర్యాన్ని, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడం ఆయన నైజం.

**విజయాలు, పురస్కారాలు**

శ్రీ జనార్దన రెడ్డి సమర్ధమైన, ఉత్తమమైన పనితీరు ఆయనకు ఎన్నో విజయాలను అందించింది. ఏపిమాస్ వంటి సంస్థల తోడ్పాటుతో అసంఘటిత రంగానికి చెందిన పేద మహిళలు, వికలాంగుల సంఘాలను వార్డు స్థాయి, పట్టణ స్థాయి, రాష్ట్ర స్థాయి సమాఖ్యలుగా ఏర్పాటుచేసి, పేదరిక నిర్మూలనకు విశేషంగా కృషిచేసి రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకున్నారు. జిహెచ్ ఎం సి కమిషనర్‌గా 'స్వచ్ఛ సర్వేక్షణ్' కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించి, మొత్తం దేశంలోనే ప్రథమ స్థానం సాధించి, ప్రధాన మంత్రినుంచి అవార్డును ఆయన అందుకున్నారు. పట్టణ ప్రజలను ఎంతగానో వేధించే 'చెత్త' సమస్యకు తడి, పొడి పరిష్కారం చూపి, పట్టణాల నడిబొడ్డున దుర్గంధాన్ని వెదజల్లే చెత్త యార్డులను సుందరోద్యానాలుగా (పార్కులుగా) తీర్చిదిద్ది 2013లో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో స్థానం పొందారు. ప్రభుత్వ సేవల నిర్వహణలో నూతన ప్రక్రియలపై 2017లో జాతీయ స్థాయిలో రాష్ట్రపతి నిర్వహించిన సదస్సుకు ఆహ్వానితులైన అతి కొద్దిమంది ఐ ఏ ఎస్ అధికారులలో శ్రీ జనార్దనరెడ్డి ఒకరు. కోట్లాదిమంది భగవత్ స్వరూపునిగా భావించే శ్రీ

(మిగతా 21 వ పేజీలో ...)

బలహీనతకు పరిష్కారం దాన్ని తలచుకుని కుమిలిపోవడం కాదు, బలాన్ని పెంచుకోవడమే

# నిత్యం ప్రజలకు సన్నిహితంగా సత్యనారాయణ !

–జెవి క్రిష్ణమూర్తి

**త**న పేరును అభివృద్ధికి, అవార్డులకు మారుపేరుగా మార్చుకున్న ఘనత సాధించిన వ్యక్తి డాక్టర్ ఎన్ సత్యనారాయణ, ఐ ఏ ఎస్ ! 'ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్' (ఐ ఏ ఎస్) లోకి రాకముందే న్యూరో బయాలజీలో డాక్టరేట్ సాధించిన శ్రీ సత్యనారాయణకు సమస్యల మూలాలలోకి వెళ్ళి పరిశోధించి, పరిష్కారాలను కనుగొనే సత్తా సహజంగానే చేకూరింది.



1995లో గ్రూప్–1కు ఎంపికై, శిక్షణ పూర్తిచేసుకుని తెలంగాణా రాష్ట్రంలోని కుత్బుల్లాపూర్ మునిసిపల్ కమిషనర్‌గా నియమితులు కావడానికి ముందు మూడేళ్ళపాటు (1993–1996) ఆయన తన ఉన్నత విద్యాభ్యాసమంతా సాగించిన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలో గౌరవ అధ్యాపకునిగా పనిచేశారు. తరువాత గ్రూప్–1 అధికారిగా, ఆపై ఐ ఏ ఎస్ అధికారిగా కూడా ఆయన నిత్యం ప్రజానీకంతో మమేకమయ్యే మునిసిపల్ పరిపాలన శాఖ, పట్టణాభివృద్ధి శాఖలలోనే ఎక్కువకాలం పనిచేశారు. ఇప్పటికి దాదాపు 22 ఏళ్ళ తన ప్రభుత్వ సర్వీసులో 16 ఏళ్ళకు పైగా ఆయన ఈ రెండు శాఖలలోనే పనిచేయడం ఆయనకు ప్రజల వాస్తవిక సమస్యలపట్ల అసాధారణమైన అవగాహనకు ఆస్కారం కలిగించింది. మిగతా ఆరేళ్ళలో దాదాపు రెండేళ్ళపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, ఆపై నాలుగేళ్ళకు పైగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ గా కూడా ఆయనకు సామాన్య ప్రజలతో సాన్నిహిత్యం కొనసాగుతూనే వచ్చింది. తిరిగి ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వ మునిసిపల్ పరిపాలనా శాఖ కమిషనర్, డైరెక్టర్‌గా నియమితులైన శ్రీ సత్యనారాయణ ప్రజానుబంధ ప్రస్థానం అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నది.






కుత్బుల్లాపూర్ , కరీంనగర్, ఎల్ బి నగర్, రామగుండం మునిసిపాలిటీల కమిషనర్‌గా ఆయన సేవలకు ఎన్నో ప్రశంసలు, పురస్కారాలు లభించాయి.

## మెప్మా రూపకర్త

ఏ పి యు ఎస్ పి కి చెందిన ఎం ఎస్ యు విభాగాధిపతిగా పనిచేసిన శ్రీ సత్యనారాయణ మునిసిపల్ ప్రాంతాలలో పేదరికాన్ని నిర్మూలించడంకోసం 'మెప్మా' ను ఏర్పాటుచేయడంలో కీలక పాత్ర వహించారు. పట్టణ ప్రాంతాల కోసం పేదరిక నిర్మూలన సంస్థను ఏర్పాటు చేయడం దేశంలోనే అది మొదటిసారి!

## జిల్లాకు,కలెక్టర్‌కు అవార్డులు

కామారెడ్డి జిల్లా కలెక్టర్ గా పనిచేసిన శ్రీ సత్యనారాయణ తన విశిష్ట సేవల ఫలితంగా తెలంగాణా రాష్ట్రంలో 'ఉత్తమ కలెక్టర్ ఆవార్డును రాష్ట్ర అప్పటి గవర్నర్ శ్రీ నరసింహన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇక ఆయన చేపట్టిన అభివృద్ధి చర్యల మూలంగా కామారెడ్డి జిల్లా మొత్తం దేశంలోనే ఉత్తమ జిల్లాగా కేంద్రప్రభుత్వ అవార్డు పొందడం మరో విశేషం! శ్రీ సత్యనారాయణ మంచి రచయిత కూడా! పట్టణాలలో పారిశుధ్యం, వ్యర్థ ఘన పదార్థాల నిర్వహణపై ఆయన రాసిన 'హ్యాండ్ బుక్'ఎందరి ప్రశంసలనో చూరగొన్నది.

ఇక ఇప్పుడు తెలంగాణా ప్రభుత్వ మునిసిపల్ పరిపాలనా శాఖ కమిషనర్, డైరెక్టర్‌గా ఆయన మరిన్ని విశిష్ట సేవలకు పథక రచన చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన రంగంలో విశేష, విశిష్టానుభవం వున్న 'ఏపిమాస్" ప్రభుత్వానికి తన తోడ్పాటును అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది. సంఘటిత కృషి సత్ఫలితానికి మూలం కదా! ■

# నిరంతర సమావేశాల ద్వారా రైతులలో చైతన్యం

– ప్రహల్లాద, దివ్యశ్రీ

చిన్న, సన్నకారు రైతులను ముఖ్యంగా టమాట పండించే రైతులను సమీకరించి వారికి వివిధ రకాల పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి తద్వారా పంట వ్యయాలను తగ్గించి వారి ఆదాయాలను పెంచాలన్న సదుద్దేశంతో 'మహిళా అభివృద్ధి సొసైటీ' (మాస్) అనేక రైతు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. జర్మని దేశ 'హరిత వినూత్న కేంద్ర' పథకం తోడ్పాటుతో అమలు జరుగుతున్న ఈ ఆర్జించేలా చేయడానికి 'మాస్' తీవ్రంగా కృషిచేస్తున్నది.

ఇందులో భాగంగా రైతులతో సన్నిహితంగా వుండి, వారి పొలాలను సందర్శించి, పంటలను పరిశీలించి, తగు సూచనలను, సలహాలను ఇవ్వడం, వ్యవసాయ రంగంలో పట్టభద్రులను ఎంపిక చేసి వారికి తర్ఫీదు నిచ్చి మండలాలకు కేటాయించింది.

**అనుభవం నేర్పిన పాఠాలు**



కార్యక్రమంలో వ్యవసాయాన్ని కూడా ఒక వ్యాపారంగా చూసినపుడు మాత్రమే రైతు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చునని 'మహిళా అభివృద్ధి సొసైటీ' నమ్ముచున్నది. రైతులను సమీకరించి వారితో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పరచి వారి మధ్య పోటీ తత్వాన్ని (పీర్ ప్రెషర్) కలిగించి, సభ్య రైతులు వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులతో, మార్కెట్ హామీ గల పంటలను పండించి అధిక ఆదాయాలు

గ్రామీణ రైతులలో చైతన్యం నింపుటకు సొసైటీ సిబ్బంది 18 వ తేదీ కలికిరి మండలం సందర్శించి మొదటగా మండల మహిళా సమాఖ్య ద్వారా గ్రామాలలో పని చేయుచున్న సంఘమిత్రలకు హరిత వినూత్న కేంద్రం కార్యక్రమాలు ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆవశ్యకత, చేపట్టే కార్యక్రమాలు, టమాట విలువ గొలుసు కార్యక్రమాలు ప్రాజెక్టు మేనేజర్లు డా.వాసుదేవరెడ్డి, డా.ప్రహల్లాద సాంకేతిక

జీవితమంతా ఇవ్వడమే అని తెలుసుకో, ప్రకృతే బలవంతంగానైనా నీతో యిప్పిస్తుంది, నీకుగా నీవే యిస్తే మేలు కదా!



సిబ్బంది శ్రీ వరప్రతాప్, కుమారి దివ్యశ్రీ, శ్రీ అజిత్‌లు వివరించడం జరిగింది. అనంతరం వారు "మీరు మా గ్రామాలకు రండి, మీటింగులు పెట్టి మా రైతులకు వివిధ రకాల పంట యాజమాన్య పద్దతులను తెలియ జేయండి, పంట యాజమాన్య పద్దతులు తెలియక పోవడం వలన ఎక్కువమంది రైతులు అధిక పంట ఖర్చులతో, అనిశ్చిత ధరలతో నష్టపోతున్నారు" అని అన్నారు.

అదేరోజు సాయంత్రం సంస్థ సిబ్బంది రాజువారిపల్లి గ్రామమును సందర్శించి, చుట్టూ వున్న పంట పొలాలను పరిశీలించి, రైతులకు సాంకేతిక సలహాలు ఇచ్చిన తరువాత రాత్రి గుడి దగ్గర రైతులలో సమావేశమై, హరిత వినూత్న కేంద్రము కార్యక్రమాలు వివరించినపుడు వారు చాల ఆసక్తిగా విని ఇటువంటి కార్యక్రమాలు కావాలని కోరారు.

**ముందడుగు ఎలా ?**

ఇప్పటికే వివిధ సంస్థలు, ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం వలన రైతులు మిశ్రమ అనుభవాలు పొంది వున్నారు. అందువలన సంస్థ సాంకేతిక సిబ్బంది గ్రామాలలో సంచరిస్తూ రైతులతో కలసి పంటల గురించి ముచ్చటిస్తూ ఆ అనుభవాలను సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు తెలియజేసినపుడు మాత్రమే వారిలో నమ్మకాన్ని కలిగించుటతో పాటు వివిధ రకాల పంట యాజమాన్య పద్దతులపై అవగాహన పెంచగలుగుతాం.

ఇంతేగాక రైతులతో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థలు, విభాగాలు (వెలుగు, వ్యవసాయ, ఉద్యానశాఖ, గ్రామ సచివాలయ సిబ్బంది మొదలైనవి) తో కలసి ముందుకు కదిలినప్పుడు మాత్రమే లక్ష్యం నెరవేరుతుంది.

**దృశ్య, శ్రవణ పరికరాలు, ముద్రిత పత్రాలు వాడడం**

రైతులలో చైతన్యం నింపడానికి, గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసినపుడు కరపత్రాలు పంచడం, ఉపన్యాసముతో పాటు వీడియో చిత్రాలు చూపించుట వలన తక్కువ సమయంలో రైతులు ఎక్కువ సమాచారము గ్రహించుటకు అవకాశం కలుగుతుంది. ఈ రోజుల్లో ఎక్కువ మంది రైతులు కూడా స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు కాబట్టి యుట్యూబ్‌లో అందుబాటులోని నూతన పద్దతుల లింక్‌లను పంపించుట వలన కూడా వారిలో చైతన్యం పెంచవచ్చు.

గ్రామాలలో నిరంతరంగా సమావేశాల ఏర్పాటుతో రైతులలో వివిధ రకాల పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంపొందుతుందని ఆశిద్దాం. ■

---

(18 వ పేజీ తరువాయి...)

**శ్రీ జనార్దనరెడ్డి**

పుట్టపర్తి సాయిబాబా మరణానంతరం తెలెత్తిన క్లిష్ట పరిస్థితిని ఎంతో చాకచక్యంగా, చక్కదిద్ది ఆయన అందరి ప్రశంసలను చూరగొన్నారు. ఇలా ఆయన దీక్షాదక్ష తలు ఆయనకు ఎన్నెన్నో విజయాలను, పురస్కారాలను అందించాయి.

ప్రస్తుతం ఆయన గ్రామీణ నేపథ్యానికి తగిన వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పదవి ఆయనకు లభించింది. ఈ పదవిలో ఆయన మరెంతగానో రాణిస్తారని, రైతులకు ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తారని మనం ఆశించవచ్చు. నాడు మహిళా స్వయంసహాయ సంఘాలకు మార్గదర్శిగా ఆయనతో కలసి పనిచేసిన ఏపిమాస్ ప్రస్తుతం ఎఫ్ పి ఓలుగా రైతులను సంఘటితపరచి రైతులను అభివృద్ధి పథంలో నడిపించే కార్యక్రమాలను చేపడుతున్నది. సంఘటిత కృషి ఎప్పుడూ సత్ఫలితాలనే యిస్తుంది. ■

# ఆజీవ, ధీశాలి మహిళా రైతుల అవగాహన సదస్సు!

– హరిలాల్

**ఆ**జీవ ప్రాజెక్ట్‌లో భాగంగా ధీశాలి రైతు మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ (గ్రామీణ మహిళా మండలి), ఆజీవ రైతు మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ (పీస్) వారు మండల స్థాయి సమన్వయ సమావేశం, రైతు అవగాహనా సదస్సును యాదగిరిగుట్టలో ఫిబ్రవరి 1వ తేదీన జరిపారు.

ధీశాలి, ఆజీవకు చెందిన మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపైన, ప్రభుత్వ అధికారులతో సమన్వయంపైన అవగాహన కలిగించడం, ప్రభుత్వ పథకాలు, ఆధునిక పద్దతులతో వరి పండించే విధానాలు, జీరో–బడ్జెట్ వ్యవసాయ విధానం గురించి తెలియజేయడం, కోరమండల్ వ్యవసాయ పరికరాలను, క్రిమి సంహారక మందులను పరిచయంచేయాలన్న ప్రధాన ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సుకు యాదగిరిగుట్ట–ఎం.పీ.పి శ్రీశైలం గారు, జి.ఎం.ఎం–ప్రెసిడెంట్ డి.విజయలక్ష్మి గారు, పీస్–




డైరెక్టర్ కే.నిమ్మయ్య గారు, 'మహిళా అభివృద్ధి సొసైటీ' (మాస్) ప్రాజెక్ట్ మేనేజర్ కిషోర్‌కుమార్ గారు, కోరమండల్–మేనేజర్ నర్సింగ్‌రావు గారు, ఏ.ఈ.ఓ తిరుమలరావు గారు, ధీశాలి యఫ్.పి.ఓ. కోశాధికారిణి జి.సుజాత గారు, ధీశాలి యఫ్.పి.ఓ–సి.ఈ.ఓ. డి.హరిలాల్ గారు, ఆజీవ యఫ్.పి.ఓ చైర్ పర్సన్ జి.యెల్లూబాయ్ గారు, ఆజీవ యఫ్.పి.ఓ – సి.ఈ.ఓ జి.శ్రీనివాస్ గారు, ధీశాలి, ఆజీవ యఫ్.పి.ఓ పాలకవర్గ సభ్యులు, 84 మంది మహిళా రైతులు హాజరైనారు.

**రైతు మహిళలకు ప్రశంస**

'మాస్' ప్రతినిధి కిషోర్ కుమార్ గారు మాట్లాడుతూ ధీశాలి, ఆజీవ రైతు మహిళా ఉత్పత్తిదారుల కంపెనీవారు యాదాద్రి–భువనగిరి జిల్లాలో చాలా చక్కగా పనిచేస్తున్నారని,




ఈ రెండు యఫ్.పి.ఓ.లు కొద్దికాలంలోనే సీడ్, ఫర్టిలైజర్స్ లైసెన్సు పొందారని, సీడ్ , ఫర్టిలైజర్స్ వ్యాపారం చేశారని. 'మాస్' ద్వారా అవగాహన పర్యటనలో పాల్గొన్నారని, టార్పాలిన్ వ్యాపారం చేశారని, నెలవారీగా జిఎస్‌టి చేస్తున్నారని కొనియాడారు. సేంద్రియ వ్యవసాయం గూర్చి, విలువ పెంపు పద్ధతులను గురించి శ్రీ కిషోర్ కుమార్ వివరించారు.

**సేంద్రియ వ్యవసాయం, ఎరువుల వినియోగం**

నర్సింగ్‌రావు గారు, తిరుమలరావు గారు మాట్లాడుతూ జీరో–బడ్జెట్ వ్యవసాయ విధానంను పాటించాలని చెప్పారు. అనగా ఎటువంటి క్రిమి సంహారక మందులను ఉపయోగించకుండా, సేంద్రియ పద్ధతులతో పంటలను పండించాలని వివరించారు. భూసార పరీక్ష తరువాతనే విత్తనాలు నాటాలని, దుక్కి దున్నినప్పుడే జింక్ వెయ్యాలని, ఒక ఎకరానికి 20 నుండి 25 కేజీల వరకు మాత్రమే జింక్ వెయ్యాలని, జింక్ వేసిన తరువాత 3 లేదా అంతకంటే

ఎక్కువరోజుల తరువాత దుక్కిమందు (డిఏపి 28 % 28) వెయ్యాలని వారు వివరించారు.

**భూసార పరీక్షలు**

శ్రీశైలం గారు మాట్లాడుతూ మితిమీరి రసాయనిక ఎరువులను, పురుగు మందులను ఉపయోగించడం ద్వారా భూసారం క్షీణిస్తుందని, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడతాయని చెప్పారు. అందువల్ల సేంద్రియ వ్యవసాయ పద్దతులను, పంట మార్పిడి విధానాన్ని అనుసరించి వ్యవసాయం చెయ్యాలని చెప్పారు. ఆలా చేసినప్పుడే రైతులు లాభపడతారని, భూసార పరీక్ష చేసిన తరువాతనే విత్తనాలు నాటాలని రైతులకు సూచిస్తూ, భూసార పరీక్షలు ప్రతి గ్రామంలో చెయ్యాలని ప్రభుత్వ అధికారులను కోరారు.

**సేంద్రియ వ్యవసాయ విధానం**

కే. నిమ్మయ్య గారు, డి. విజయలక్ష్మి గారు తాము సేంద్రియ వ్యవసాయ పద్దతులను పాటిస్తున్నామని, ఈసారి కూడా డెమో ప్లాట్ క్రింద వరి, ఉలవలు, కొర్రలు, కందులు, కూరగాయలను పండించామని చెప్పారు. రసాయన మందులు కావు అవి పాషాణ మందులని చెప్పారు. ఆవు పేడ, ఆవు




మూత్రం, కూరగాయల వ్యర్థం మొదలైన వాటి ద్వారా కూడా సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చని చెప్పారు.

**కోరమండల్ పరికరాల సందర్శన**

చివరగా సమావేశానికి హాజరైన కార్యకర్తలు, వక్తలు , రైతు మహిళలు కోరమండల్ వ్యవసాయ పరికరాలను సందర్శించారు. అక్కడ కంపెనీకి సంబంధించిన అన్ని పరికరాలను ప్రదర్శించి, వాటి పనితీరు, ధరలు , వారంటీ, గ్యారంటీల ను వివరించే బ్రోచర్స్‌ను రైతులందరికీ యిచ్చారు. మధ్యాహ్న భోజనంతో సమావేశం ముగిసింది. ■

## 'మాస్' బృందం నేపాల్ సందర్శన !

**'మాస్'** జీవనోపాధుల డైరెక్టర్ శ్రీ జయరాం, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ గోపాలరాజు, వ్యవసాయాధికారి శ్రీ రాజశేఖర్, ఇద్దరు ఎఫ్ పి ఓ మహిళా బోర్డు డైరెక్టర్లతోకూడిన బృందం నేపాల్‌లో నాలుగు రోజుల అవగాహన పర్యటన జరిపింది.







మనిషికి మనిషికీ మధ్య వుండే తారతమ్యం ఆత్మవిశ్వాసం వుండడం, ఆత్మ విశ్వాసం లేకపోవడం మాత్రమే

# ఏపిఆర్ఐజిపి, స్వస్త్ భారత్ బృందం పర్యటన

– డాక్టర్ ఎం.నాగిరెడ్డి

**'సెర్ప్'** ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏ పి ఆర్ ఐ జి పి (ఆంధ్రప్రదేశ్ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్) జిల్లా కోఆర్డినేటర్లు, 'స్వస్త్ భారత్' ప్రేరక్‌లతో కూడిన బృందం 2020 ఫిబ్రవరి 18,19 తేదీలలో రెండురోజుల క్షేత్ర స్థాయి సందర్శనకు తిరుపతి పట్టణానికి వచ్చింది. ఇందులో భాగంగా మొదటి రోజు మధ్యాహ్న భోజన విరామం వరకు తిరుచానూరు రోడ్‌లోని 'మహిళా ప్రాంగణం' లో 'మార్పు' కార్యక్రమం గురించి 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) ప్రాజెక్ట్ మేనేజర్ పద్మావతి గారు, గర్భిణి స్త్రీల, బాలింతల పోషణ, ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడంలో పట్టణ స్వయం సహాయ సంఘాల సమర్థత గురించి, ఆ సంఘాలు ప్రగతి పథంలో ముందడుగు వేయడంలో 'మహిళాభివృద్ధి సొసైటీ' నిర్వహిస్తున్న పాత్ర గురించి, మాస్ నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. 'మహిళాభివృద్ధి సొసైటీ'కి వున్న ఆ అనుభవాన్ని దృష్టిలో వుంచుకునే బి ఎం జి ఎఫ్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను 'మహిళాభివృద్ధి సొసైటీ' కి ఇచ్చినట్టు ఆమె వెల్లడించారు. భారతదేశంలోనే మొదటి సారిగా పట్టణ ప్రాంతాలలో ఈ పరిశోధన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.



ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తే మాతాశిశు ఆరోగ్య ప్రమాణాలలో భారతదేశం చాలా వెనుకబడి వుందని తీవ్రస్థాయి పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు అనేక పరిశోధనలు తెలుపుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కంటె పట్టణ ప్రాంతాలలోని మురికి వాడలలో నివాసం ఉంటున్న వారిలోనే పోషణ లోపం ఎక్కువగా వున్నదని, అందువల్ల పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయ సంఘాలను వేదికలుగా చేసుకొని ప్రజా సంబంధిత సేవలను సద్వినియోగం చేసుకొని తద్వారా గర్భిణుల, బాలింతల ఆరోగ్య ప్రమాణాలను పెంచడంలో సంఘాలు పోషించే సమర్థవంతమైన పాత్రను అర్థం చేసుకోవడానికి 'మాస్' ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టిందని, ఈ ప్రాజెక్ట్ లక్ష్యం, ప్రాజెక్ట్ దశలు ఆశిస్తున్న ఫలితాలను సభ్యులకు ఆమె వివరించారు.

**సమాజం చెప్పేది వినాలి, నేర్చుకోవాలి**

సమావేశానికి హాజరైన 'మాస్' ఎండి, సిఇఓ శ్రీ సి.ఎస్. రెడ్డి గారు మహిళా సంఘాల్లో గర్భిణి స్త్రీలు, బాలింతలు పోషణ ఆరోగ్య ప్రమాణాలను మెరుగు పరచడంలో పట్టణ స్వయం సహాయ సంఘాలు ఆలోచన పెడితే పలితాలు ఏవిధంగా వుంటాయో ప్రయగాత్మకంగా తెలుసుకోవడానికి భారతదేశంలో మొదటిసారిగా పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం తిరుపతి, ఒంగోలు, హైదరాబాద్‌లోని మలక్‌పేట ప్రాంతంలో అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెడుతున్నది మహిళా సమాఖ్యల ద్వారా నియమింపపడ్డ ఆరోగ్య కార్యకర్తలేనని (హెల్త్ ఫెసిలిటేటర్స్) కొనియాడారు. వారు అందించిన సలహాలు సూచనలతోనే

**మానవ జన్మ ప్రకృతిని జయించడానికే కాని, దానిని అనుసరించడానికో, అనుకరించడానికో కాదు**

ఈ ప్రాజెక్ట్ సక్రమంగా ముందుకు సాగుతున్నదని, ఈ రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శనకు వచ్చిన వారు సానుకూల ధోరణితో (పాజిటివ్ యాటిట్యూడ్) సమాజం నుండి నేర్చుకోవాలని, ప్రశ్నించే దాని కన్నా నేర్చుకోవడం పైనే శ్రద్ధ పెట్టాలని, తక్కువ మాట్లాడి వారితో ఎక్కువ మాట్లాడించాలని అపుడే ఎక్కవ విషయాలు నేర్చుకోగలమని భవిష్యత్తులో ఈ మహిళా సంఘాలు, సమాఖ్యల వేదికలను వారి దైనందిన కార్యక్రమాలకు ఇబ్బంది కలిగించకుండా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలకు చక్కగా వినియోగించుకొని మంచి ఫలితాలను సాధించవచ్చునని తెలియజేశారు.



**క్షేత్ర పర్యటన**

భోజన విరామం తరువాత సభ్యులను రెండు గ్రూపులుగా చేసి క్షేత్ర స్థాయి సందర్శనకు రాఘవేంద్ర నగర్, జీవకోన ప్రాంతాలకు తీసుకువెళ్ళడం జరిగింది. ఇక్కడ బాలింతలతో బిసిసి, అత్తలతో బిసిసి, గర్భిణులు, బాలింతల గృహ సందర్శనలు నిర్వహించడం జరిగింది. ఇందులో బిసిసిలో మెంటర్ ఏవిధంగా వారితో కలసి మెలసి వ్యవహరిస్తున్నది, వారికి ఏవిధమైన విషయ పరిజ్ఞానం అందిస్తున్నది, పోషకాహారం అందించడంలో వారి పాత్ర గురించి వారు తెలుసుకున్నారు. గృహ సందర్శనలలో గర్భిణులకు, బాలింతలకు దశల వారీగా ఇస్తున్న సూచనలు, అంగన్వాడీలలో నమోదు, టి.డి. ఇంజక్షన్, అంగన్వాడీలలో పోషకాహారం, ఆహార వైవిధ్యం, ఐరన్, కాల్షియమ్ మాత్రలు, తగు విశ్రాంతి, ప్రసవప్రణాళిక, టీకాల ప్రాముఖ్యత, ముర్రుపాల ప్రాముఖ్యత, కేవలం తల్లి పాలు, 6 నెలలు దాటిన తరువాత అనుబంధాహారం గురించి అందిస్తున్న సమాచారం తీరును వివరంగా వారు తెలుసుకున్నారు.

రెండో రోజు: ఎర్రమిట్ట, రాఘవేంద్రనగర్‌లలోని అంగన్వాడి సెంటర్‌లను సందర్శించి అక్కడ ఈ మార్పు ప్రాజెక్ట్ ద్వారా లభిస్తున్న సహకారం, సమన్వయం గురించి తెలుసుకున్నారు. తరువాత సంఘ సభ్యులచే తయారు చేసిన వివిధరకాల ఆహార పదార్థాల స్టాల్స్‌ను సందర్శించారు. ఇక్కడ వారు పది రకాల ఆహార సమూహాలతో తయారుచేసిన పదార్థాలను చూసి వాటిలో వుండే పోషకాలను గురించి తెలుసుకున్నారు. సమాఖ్య సభ్యులతో ఇష్టాగోష్టిలో మార్పు కార్యక్రమాలను ఏవిధంగా ముందుకు తీసుకువెళుతున్నదీ, ఛేంజ్ ఏజెంట్స్ విధానం





పనికర్ గారు, పిడి ఐసిడిఎస్, శ్రీమతి ఎ. వాసంతి గారు మేనేజర్, మహిళా ప్రాంగణం, శ్రీమతి జి. సుధారాణి గారు సిడిపిఓ, ఐసిడిఎస్, శ్రీరాములు గారు, డిఎంసి, మెప్మా, నాగిరెడ్డి గారు పిఓ, మాస్, ఎల్. భవాని గారు పిఓ, మాస్, ఆర్. బ్రహ్మచారి గారు మెంటార్. మాస్ ఆరోగ్య కార్యకర్తలు, ఎస్ఎల్ఎఫ్ లీడర్లు పాల్గొన్నారు.

గురించి తెలుసుకున్నారు.

ఈ సమావేశానికి మెప్మా జిల్లా అధికారి శ్రీరాములు, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి సుధారాణి, ఎస్పిఎంఎస్ ధర్మేంద్ర, మాస్ ప్రతినిధులు, సమాఖ్య సభ్యులు హాజరయ్యారు.

మార్పు కార్యక్రమానికి లైన్ డిపార్ట్మెంట్స్ ఇస్తున్న సహకారం గురించి, మాస్ సమన్వయం గురించి, ఈ రెండు సంవత్సరాలలో అంగన్వాడిలలో గర్భిణుల నమోదు, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన పెరగడం, ఎస్ఎల్ఎఫ్ ద్వారా ఆహార వైవిధ్యత సదస్సులను ఏర్పాటు చేయడం, ముఖ్యంగా ఆరోగ్య కార్యకర్తలు (హెల్త్ ఫెసిలిటేటర్స్) సక్రమంగా ఫీల్డ్ విజిట్స్ చేయడం వలన సంఘాలు, సమాఖ్యలు కేవలం పొదుపు, అప్పులను గురించే కాకుండా సభ్యుల ఆరోగ్యాన్ని గురించి కూడా సమావేశాల ఎజెండాలో వుంచి మాట్లాడు కొంటున్నారని, ఇంత మంచి ప్రాజెక్ట్ తెచ్చిన మాస్ సిఇఓ శ్రీ సి.ఎస్. రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ న్యూట్రిషన్ ప్రాజెక్టను మరికొన్ని సంవత్సరాలు అమలయ్యే విధంగా కొనసాగించాలని వారు కోరారు.

ఈ రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శన కార్యక్రమం నందు శ్రీ ధర్మేంద్ర కుమార్, ఎండి, ఎస్పిఎంఎస్ కె. నరసింహమూర్తి, టీం లీడర్, ఏపీఆర్ఐజిపి, శ్రీమతి కృష్ణకుమారి, ట్రైనింగ్ కోఆర్డినేటర్, ఏపీఆర్ఐజిపి, శ్రీమతి పద్మావతి గారు, మాస్, ప్రాజెక్ట్ మేనేజర్, శ్రీమతి ఉష

**సభ్యుల స్పందన**

- సంఘాలను వేదికలుగా చేసుకొని మార్పు కార్యక్రమాలు సమర్ధంగా అమలు అవుతున్నాయి.
- గర్భిణులు, బాలింతల పోషణపై భర్తల, అత్తల ప్రవర్తనలో మార్పు తీసుకురావడం మెచ్చుకోతగ్గ విషయం.
- గృహ సందర్శనలలో దశలవారిగా గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రతల గురించి చెప్పడం ఆ కుటుంబానికి చాలా ప్రయోజనంగా వుంటుంది.
- అంగన్వాడిలలో సమన్వయం చాలా బాగుంది. మార్పు కార్యక్రమాల రిఫరల్స్ ఒక మోడల్గా ఉన్నాయి.
- ఆహార వైవిధ్యత ప్రచారం వలన ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకున్నాము.
- సమాఖ్య సభ్యుల భాగస్వామ్యం, చేంజ్ అజేంట్ వ్యవస్థ గురించి తెలుసుకున్నాము
- స్టేక్ హోల్డర్ మీటింగ్ ద్వారా వివిధ డిపార్ట్మెంట్స్ మధ్య సహకారం, సమన్వయం గురించి తెలుసుకున్నాము.

ఈ అన్ని కార్యక్రమాలను తమ జిల్లాలలో కూడా చేపట్టాలని భావిస్తున్నామని, సంఘాలు, సమాఖ్యలు, అంగన్వాడిల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు 'మాస్' సహకారం తమకు తప్పక కావాలని వారు కోరారు. ■

# మహిళలు హక్కులను సాధించే సమానత్వ తరం!

## 2020 వ సంవత్సరానికి ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదం

– జె వి క్రిష్ణమూర్తి

ఐక్యరాజ్య సమితి 1975 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ, ఏడాదికొక కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తున్నది. ఆ కోవలో 2020 సంవత్సరానికి ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నినాదం ' ఇది మహిళలు తమ హక్కులను సాధించే సమానత్వ తరం' అనేది. అసలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఏమిటో, అది ఎందుకు ఎలా జరుపుకోవాలో కూడా ఐక్యరాజ్య సమితి విశదీకరిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం' అంటే 'సాధించిన ప్రగతిని సమీక్షించి, మార్పుకోసం నినదించి, తమ దేశాల, తమ సమాజాల చరిత్రలో సాహసంతో, దృఢ సంకల్పంతో సాధారణ మహిళలు నిర్వహించిన అసాధారణ కృత్యాలను సంబరంగా జరుపుకోవడం' అని ఐక్యరాజ్య సమితి నిర్వచించింది.




అన్ని రంగాలలో స్త్రీ, పురుష సమానత్వం, మహిళా సాధికారత అంతిమ గమ్యాలుగా ముందడుగు వేస్తున్న మహిళా ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తున్న ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం (యు ఎన్ విమెన్) ఉద్యమంలో స్ఫూర్తిని రగిలించడానికి, ప్రపంచంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను ఆకళింపు చేసుకుని, మరింత పూనికతో, మరింత అవగాహనతో లక్ష్య సాధన దిశగా ఉద్యమ ప్రస్థానం కొనసాగించడానికి అనువుగా ప్రతి ఏటా ఒక నూత్న కార్యాచరణ విధానాన్ని, నినాదాన్ని ఉద్యమానికి అందిస్తున్నది. ఆ కోవలో 2020 వ సంవత్సరానికి ఈ నినాదంతో సమానత్వ సాధనకు మరింత *ఇంధనాన్ని అందించింది* ఐక్యరాజ్యసమితి. అంతర్జాతీయ మహిళోద్యమానికి కర్తవ్య బోధ చేసింది.

అయితే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' అనే సంస్థ కూడా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదాన్ని ప్రకటిస్తున్నది. 2020 వ సంవత్సరానికి ఆ సంస్థ *'సమానత్వమే అందరి బాట ! సమతా ప్రపంచమే సత్తా కలిగిన ప్రపంచం'* అనే నినాదాన్ని విశ్వ మహిళకు అందించింది.

**మహిళా దినోత్సవం మొదలైన తీరు...**

ప్రపంచ స్థాయిలో మహిళా ఉద్యమాలకు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర వున్నది. 1909 ఫిబ్రవరి 28 వ తేదీన ఉత్తర అమెరికాలో మహిళలకు ఓటు హక్కు కోసం పిడికిలి బిగించిన మహిళా ప్రతిఘటన కాలక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి దారి తీసిన తొలి అడుగు. అయితే అది కేవలం ఉత్తర అమెరికాకే పరిమితమైంది. అనంతరం 1911 మార్చి 19న ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉద్యోగినులు, శ్రామిక మహిళల సమ్మె, నిరసనలతో హోరెత్తిపోయాయి.

మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై ఆ రోజున జర్మనీకి చెందిన సోషలిస్ట్ నాయకురాలు క్లారా జెట్కిన్, రష్యా విప్లవోద్యమ, మహిళా

ఉద్యమ ప్రముఖురాలు అలెగ్జాండర్ కొలంతయ్ నేతృత్వంలో జర్మనీ, ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జెర్లాండ్, ఇతర ఐరోపా దేశాల సోషలిస్ట్ మహిళలు పెద్ద సంఖ్యలో సమ్మెలు, పాద యాత్రలు జరిపారు. అప్పటినుంచి ప్రతి ఏటా మార్చి 19న మహిళా దినోత్సవాన్ని పాటిస్తూ వచ్చారు. క్రమంగా ఉద్యోగినుల సమస్యలే కాకుండా శాంతియుత సహజీవనం, మహిళల హక్కులు కూడా ఈ ఉద్యమంలో భాగమైనాయి. 1915లో మొదటి ప్రపంచ యుద్ధాన్ని నిలిపివేయాలంటూ జెట్కిన్ స్విట్జర్లాండ్‌లోని బెర్న్ నగరంలో ఒక ప్రదర్శన నిర్వహించారు. యుద్ధానికి సంబంధించిన ఉభయ శిబిరాల మహిళలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అనేక దేశాలలో ఒకే రోజున ఉద్యమించిన మహిళల చైతన్య శక్తికి, సంఘటిత కార్యాచరణకు సంకేతంగా 1911 మార్చి 19వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గణుతికెక్కింది. 1975 నుంచి ఐక్యరాజ్య సమితి ఈ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నది.

**గద్దె దిగిన చక్రవర్తి**

ఇక ఇప్పటి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి తొలి మెట్టుగా అత్యంత ప్రసిద్ధమైనది 1917 మార్చి 8న రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ఆహారం, శాంతి కోసం రష్యన్ మహిళలు జరిపిన మహా ప్రదర్శన! జెట్కిన్, కొలంతాయ్ లు ఇరువురూ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఈ సమ్మె ఆ నగర మంతటా ఐదురోజులపాటు అల్లర్లకు, దాడులకు దారితీసింది. ఈ అల్లర్ల పర్యవసానంగా రష్యా చక్రవర్తి జార్ నికొలస్-2 పదవి నుంచి వైదొలగాడు. ఈ విధంగా నాటి మహిళా మహోద్యమం ఒక చక్రవర్తిని పదవీచ్యుతుని చేసి, 'ఫిబ్రవరి విప్లవం' గా చరిత్రలో నిలిచిపోయింది. (1917 వరకు రష్యా జూలియస్ క్యాలెండర్‌ను అనుసరించేది. ఆ క్యాలెండర్ ప్రకారం ఆ ఉద్యమం జరిగింది ఫిబ్రవరి 24-28 తేదీలలో. అందుకే అది ఫిబ్రవరి విప్లవమని పేరు పొందింది.

1918 నుంచి రష్యాలో ప్రస్తుతం అనుసరిస్తున్న గ్రెగేరియన్ క్యాలెండర్ వాడుకలోకి వచ్చింది. గ్రెగేరియన్ క్యాలెండర్ ప్రకారం ఆ ఉద్యమ తేదీలు మార్చి 8-12 అవుతాయి.

ఆ తర్వాత లెనిన్ నాయకత్వంలో రష్యాలో ఏర్పడిన తొలి సోవియెట్ ప్రభుత్వంలో కొలంతాయ్ మంత్రి అయ్యారు. ఆమె పట్టుపట్టి 'మహిళల మహా పోరాటానికి గుర్తు' గా మార్చి 8వ తేదీని అధికార సెలవుదినంగా ప్రకటింపజేశారు.

**బీజింగ్ మహాసభ స్ఫూర్తి**

రమారమి 20 ఏళ్ళ క్రితం బీజింగ్‌లో జరిగిన ప్రపంచ నాలుగవ మహిళా మహాసభలో 189 దేశాల ప్రభుత్వ ప్రతినిధులు లైంగిక సమానత్వ సాధనకు ఒక నిర్దిష్ట ప్రణాళికను ఆమోదించారు. మహిళలు, బాలికలు సమాన హక్కులతో, స్వతంత్ర నిర్ణయాధికారంతో, అన్ని రంగాలలో సమాన అవకాశాలతో విరాజిల్లే ఒక సుందర దృశ్యాన్ని 17,000 మంది సభ్యులు, 30,000 మంది క్రియాశీల కార్యకర్తలు ఆనాడు ఆవిష్కరించారు. గత రెండు దశాబ్దాలలో ఈ దిశగా ఎంతో ప్రగతి సాధించినప్పటికి, ఏ దేశంకూడా తాము స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించామని చెప్పగలిగే స్థితిలో లేదు' అని 1915 నాటి మహిళా దినోత్సవ సందేశంలో సమితి ప్రతినిధి అభిప్రాయపడ్డారు.

బీజింగ్ కార్యాచరణ వేదిక మహిళా సాధికారతకు సంబం ధించిన 12 కీలకాంశాలపై దృష్టి కేంద్రీకరించింది. రాజకీయాలలో పాల్గొనడం; చదువుకోవడం; ఏదైనా ఆదాయ మార్గాన్ని ఏర్పరచుకోవడం; హింసకు, వివక్షకు తావులేని సమాజంలో జీవించడం వంటి అంశాలలో ప్రతి మహిళ, ప్రతి బాలిక తాను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కలిగివుండే ప్రపంచాన్ని బీజింగ్ మహాసభ ఆకాంక్షించింది.

బీజింగ్ ప్రపంచ మహిళా మహాసభ వేదికపై ప్రకటిం చిన ఆ లక్ష్యసాధన కోసం ప్రపంచమంతా పునరంకితం కావాలని; మరింత పటిష్ఠమైన కార్యాచరణతో, మరిన్ని వనరులు సమకూర్చుకుని లైంగిక సమానత్వాన్ని, మహిళా సాధికారతను, మానవ హక్కులను సంపూర్ణంగా సాధించ డానికి ఉద్యమించాలని సమితి పిలుపునిచ్చింది. ■

ఏ పరిస్థితులలో వున్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగవలసిన పనులు అవే జరిగి పోతాయి

# ఏడాదికొక నినాదం ... లక్ష్యసాధన వ్యూహానికి కొత్త జీవం!

ఐక్యరాజ్య సమితి 1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నప్పటికి ఏడాది కొక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం 1996 నుంచి మొదలైంది. అమెరికాలో 1910–20 సంవత్సరాలలో మహిళా దినోత్సవాన్ని జరుపుకునేవారు. ఆ తర్వాత నాలుగు దశాబ్దాల పాటు అమెరికాలో మహిళా దినోత్సవం జరగలేదు. తిరిగి 1960 దశకంలో మహిళా ఉద్యమంలో భాగంగా మహిళా దినోత్సవాన్ని పాటించినప్పటికి, సోషలిస్ట్ మహిళా సంఘాలకు అందులో పాత్ర వుండేది కాదు. 1975 నుంచి స్వయంగా ఐక్యరాజ్యసమితి మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పాటింపజేస్తున్నది. లక్ష్యసాధన దిశగా ఏడాదికి ఒక నినాదాన్ని, కార్యాచరణ పథాన్ని సమితి నిర్దే శిస్తున్నది. ఆ కార్యాచరణ ప్రణాళికామాలికను చూద్దాం!

1996 : గతాన్ని గౌరవిస్తూ, భవిష్యత్తుకు ప్రణాళిక

1997 : మహిళలు... శాంతి చర్చలు

1998 : మహిళలు... మానవ హక్కులు

1999 : మహిళలపట్ల హింసకు తావులేని ప్రపంచం

2000 : శాంతికోసం మహిళలు ఏకంకావడం

2001 : మహిళలు శాంతి, ఘర్షణలపై మహిళల అజమాయిషీ

2002 : నేటి ఆఫ్ఘన్ మహిళ ... వాస్తవాలు, అవకాశాలు

2003: లైంగిక సమానత్వం ... సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు

2004 : మహిళలు ... హెచ్ ఐ వి, ఎయిడ్స్

2005 : 2005 సంవత్సరం తర్వాత లైంగిక సమానత్వం, భద్రత కలిగిన భవిష్యత్‌ను రూపొందించడం

2006 : మహిళలు ... నిర్ణయాత్మక పాత్ర

2007 : మహిళలపై హింసకు పాల్పడే వారిని శిక్షించక పోవడాన్ని తుదముట్టించాలి

2008 : పెట్టుబడి వనరుగా మహిళలు, బాలికలు

2009 : స్త్రీ పురుషులు ఏకమై మహిళలపైన, బాలికలపైన హింసను అరికట్టడం

2010 : సమాన హక్కులు, సమానావకాశాలు, అందరి ప్రగతి

2011 : విద్య, శిక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాలలో సమానమైన అవకాశాలు ; మహిళలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పనకు మార్గ నిర్దేశం

2012 : గ్రామీణ మహిళా సాధికారత ... పేదరికానికి, ఆకలికి తావులేకుండా చేయడం

2013 : వాగ్దానం వాగ్దానమే ... ఇది మహిళలపై హింసను తుదముట్టించే కార్యాచరణకు సమయం

2014 : మహిళలకు సమానత్వం అందరికీ ప్రగతి

2015 : మహిళా సాధికారతే మానవాళి సాధికారత, సాధిద్దాం

2016 : 2030నాటికి భూగోళం చెరిసగం(50–50): లైంగిక సమానత్వ సాధనకోసం ఆ దిశగా మరింత కృషి

2017 : మారుతున్న పని ప్రపంచంలో మహిళ: 2030 నాటికి భూగోళం చెరిసగం (50–50)'

2018 : ఇదే సమయం: గ్రామీణ, పట్టణ క్రియాశీల కార్యకర్తలు మహిళల జీవితాలలో మార్పు తెస్తున్నారు

2019 : 'సమానంగా ఆలోచించు, చురుకుగా నిర్మించు, మార్పు కోసం వినూత్న మార్గాన్ని అనుసరించు'.

2020 : మహిళలు హక్కులను సాధించే సమానత్వ తరం! ■

## ప్రపంచ మహిళా మహాసభలు !

- మొదటి ప్రపంచ మహిళా మహాసభ: 1975 (మెక్సికో)
- రెండవ ప్రపంచ మహిళా మహాసభ : 1980 (కోపెన్ హాగన్)
- మూడవప్రపంచ మహిళామహాసభ:1985 (నైరోబి)
- నాల్గవ ప్రపంచ మహిళామహాసభ:1995 (బీజింగ్) (నిజానికి కొన్ని అంతర్గత వైరుధ్యాల కారణంగా నాల్గవ ప్రపంచ మహిళామహాసభ పూర్తిగా సాగలేదు. ఐదవ మహాసభ అసలు చోటు చేసుకోలేదు.

# అస్సాంలో నాబార్డు ఎఫ్ పి ఓల సిబ్బందికి శిక్షణ

– జి. శ్రీనివాస్

**అ**స్సాం రాష్ట్రంలోని గౌహతి నగరంలో్ నాబార్డు వారి సహకారంతో, 'నాబార్డు'తో కలిసి పని చేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల సిబ్బందికి ఫిబ్రవరి18 నుండి 22 వరకు ఐదు రోజులపాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్వహణపై 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) ప్రతినిధులు శిక్షణ యిచ్చారు. మాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ యన్.మధుమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ జి. శ్రీనివాస్ ఈ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 29 మంది ఎఫ్ పి ఓ ల సిబ్బంది, సి.ఇ.ఓలు హాజరైనారు.






ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాబార్డు సి.జి.యం శ్రీ యస్.యస్. సాహూ, ఐ.సి.యం డైరెక్టర్ శ్రీ డా. సోమోరెంద్రో సింగ్ శిక్షణ ఉద్దేశం, రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటులో ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ విషయాలపై తమదైన శైలిలో ప్రసంగించారు. 'మాస్' తో తమకు ఉన్న అనుబంధం గురించి, ఎఫ్ పి ఓ లకు సంబంధించి మాస్ రూపొందించిన పుస్తకాలు చాలా బాగున్నాయని వారు మెచ్చుకున్నారు. తాము ఆ పుస్తకాలను చూసి ఆ పుస్తకాలు తయారు చేసిన వారే స్వయంగా వచ్చి వారి అనుభవాలను పంచుతూ శిక్షణ యిస్తే అస్సాం రాష్ట్రంలోని ఎఫ్ పి ఓలు బాగుపడతాయని భావించి ఏపిమాస్‌ని సంప్రదించి శిక్షణ ఇవ్వటానికి పిలిచామని శిక్షణ పొందడానికి వచ్చినవారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా నాబార్డు ఏ.జి.యం శ్రీమతి లినా, ఐ.సి.యం రిసోర్స్ పర్సన్స్ శ్రీ వైష్ణవ్, శ్రీ దాస్, మాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ యన్.మధుమూర్తి, ప్రోగ్రాం కో – ఆర్డినేటర్ శ్రీ జి. శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఐదు రోజులపాటు జరిగిన శిక్షణలో ఎఫ్‌పిఓ ఆవశ్యకత, సహకార సూత్రాలు, సహకార విలువలు, దేశంలో ఎఫ్ పి ఓ ల స్థితిగతులు, ఎఫ్ పి ఓ నిర్మాణం, మహాసభ, డైరెక్టర్స్, సిబ్బంది విధులు బాధ్యతలు, వివిధ రకమైన సేవలు, సమావేశాల నిర్వహణ, వ్యాపార కార్యక్రమాలు, మార్కెటింగ్, కొనుగోలు, చట్టపరమైన కార్యక్రమాలు, సంస్థల రిజిస్ట్రేషన్, పుస్తకాల నిర్వహణ మొదలగు విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

శిక్షణలో భాగంగా ఒకరోజు క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్ళగా అక్కడి ఎఫ్‌పిఓలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై వారు అవగాహన పొందారు. చిన్న గ్రూపు చర్చలు, పెద్ద గ్రూపు చర్చలు, కథలు, ఆటలు, పాటలు, బజ్ గ్రూపులు, వీడియో, ఎక్సర్‌సైజెస్ మొదలగు పద్ధతులలో సహభాగ పద్ధతిలో శిక్షణ జరిగింది.

శిక్షణలో చివరి రోజున శిక్షణలో పాల్గొన్నవారు మాట్లాడుతూ ఇంతకుముందెన్నడూ ఇంత మంచి శిక్షణ పొందలేదని, మంచి మంచి పద్ధతుల ద్వారా ఎంతో సులభతరంగా శిక్షణ ఇచ్చారని, ఎఫ్ పి ఓల గురించి చాలా క్రొత్త విషయాలు నేర్చుకున్నామని, శిక్షణ ఏర్పాటు చేసిన నాబార్డు వారికి, శిక్షణ ఇచ్చిన మాస్ రిసోర్స్ పర్సన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ■

# ఎరువుల సామర్థ్యం పెంచే చిట్కాలు!

- లవణాల శాతం ఎక్కువగా వుండే గంధకం లోపించిన భూముల్లో నత్రజనిని అమ్మోనియం సల్ఫేట్ రూపంలో అందించాలి.
- నూనె గింజల పంటలు సాగు చేసేటప్పుడు గంధకం ఉండే ఎరువులను సింగిల్ సూపర్ సల్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం ఫాస్ఫేట్, సల్ఫేట్ రూపంలో అందించాలి.




- అధిక వర్షపాతం ఉన్న ఆమ్ల నేలల్లో దీర్ఘకాలిక పంటల సాగులో రాతి ఫాస్ఫరస్‌ను వాడాలి.
- లవణాల మోతాదు ఎక్కువగా ఉన్న నేలల్లో జింకు ఆధారిత ఎరువులు వేయాలి.
- పొగాకు, ద్రాక్ష, అలుగడ్డ సాగు చేసే భూముల్లో పొటాషియం సల్ఫేట్ వేస్తే ఎరువుల సామర్థ్యం పెరుగుతుంది.
- పశువుల ఎరువును చివరి దుక్కికి ముందు (విత్తడానికి 4–6 వారాల ముందు) మాత్రమే నేరుగా భూమిలో వేసి కలియదున్నాలి. ఎట్టి పరిస్థితుల్లో పైపాటుగా వేయరాదు.
- పచ్చిరొట్ట ఎరువులను 50 శాతం పూత దశలో భూమిలో కలిసేలా దున్నితే పోషకాల అందుబాటు పెరుగుతుంది. ఆ సమయంలో భూమిలో తేమ కచ్చితంగా ఉండాలి.
- నీటి నిల్వ ఉండే వరి భూముల్లో అమ్మోనికల్ రూపంలో నత్రజని ఎరువును వాడితే వాటి సామర్థ్యం పెరుగుతుంది.
- పైపాటుగా నత్రజని ఎరువులు పిచికారీ చేసేటప్పుడు యూరియా రూపంలోనే వాడాలి.
- తక్కువ మొత్తంలో పిచికారీ చేస్తే యంత్రాలు వాడేటప్పుడు 20 శాతం అధిక సాంద్రత వాడాలి.
- జింకు లోపం ఉన్న నేలల్లో పంటను బట్టి హెక్టారుకు 10–50 కిలోల జింకు సల్ఫేట్ వాడాలి.
- 2.5–5 సెం.మీ లోతులో, విత్తనానికి 5–6 సెం.మీ దూరంలో ఫాస్ఫేట్ ఎరువులను వేస్తే సామర్థ్యం పెరుగుతుంది.
- నీటి ద్వారా ఎరువులు అందించేటప్పుడు అన్ని ఎరువులు అందుకు అనుకూలం కాదు. యూరియా, అమ్మోనియం నైట్రేట్, అమ్మోనియం సల్ఫేట్, కాల్షియం అమ్మోనియం సల్ఫేట్, కాల్షియం అమ్మోనియం నైట్రేట్ మాత్రమే వాడాలి.
- భాస్వరం ఎరువుల్లో ఫాస్ఫారియ ఆమ్లం, మోనో అమ్మోనియం ఫాస్ఫేట్ మాత్రమే అనువుగా ఉంటాయి.
- డ్రిప్ నీటి సాగులో పొటాషియం నైట్రేట్, పొటాషియం క్లోరైడ్, పొటాషియం సల్ఫేట్, మోనో పొటాషియం ఫాస్ఫేట్ రూపంలో మాత్రమే వాడాలి. ■

(నమస్తే తెలంగాణా సౌజన్యంతో)

మానవ చరిత్రను పరిశీలించు, ఘనకార్యాలు చేసిన స్త్రీ పురుషుల మూలశక్తి వారి ఆత్మ విశ్వాసమే అని తెలుస్తుంది

# భారతీయ సూక్ష్మరుణ మాతృమూర్తి విజయలక్ష్మీ దాస్ !

– జె వి క్రిష్ణమూర్తి

**భా**రతీయ సూక్ష్మరుణ రంగానికి, ముఖ్యంగా మహిళా ఆర్థిక స్వావలంబనకు విశిష్ట సేవలందించి, 'భారతీయ సూక్ష్మ రుణ మాతృమూర్తి'గా ప్రఖ్యాతి చెందిన శ్రీమతి విజయలక్ష్మీ దాస్ 2020 ఫిబ్రవరి 9 వతేదీన ఆహ్మదాబాద్‌లో కన్నుమూశారు. ఆమె వయస్సు 67 సంవత్సరాలు. శ్రీమతి విజయలక్ష్మి హఠాన్మరణం భారతీయ సూక్ష్మరుణ, మహిళా సాధికారత, అభివృద్ధి రంగాల వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.



భారతీయ సూక్ష్మరుణ రంగం అభిమానంతో 'విజ్జి' అని ఆత్మీయంగా పిలుచుకునే శ్రీమతి విజయలక్ష్మీ దాస్ ఒక ఆర్థిక విజ్ఞానఖని! సేవా తత్పరతలో ఆమె ఒక అలుపెరుగని శ్రామికురాలు! మహిళల సామాజిక స్థితిగతుల మూలాలను అవగాహన చేసుకుని, వాస్తవిక దృక్పథంతో సానుకూలంగా స్పందించడంలో, సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోవడంలో ఆమెకు ఆమే సాటి! పేద మహిళల ఆర్థిక సాధికారతకోసం ఆహరహం తపించిన ఒక ఉత్తుంగ తరంగం కనుమరుగైంది. భారతీయ మహిళా సూక్ష్మరుణ రంగంలో ఎన్నో వెలుగులు పంచిన ఒక అఖండ జ్యోతి ఆరిపోయింది!

ఆర్థిక రంగంలో పరమపట్టభద్రురాలైన శ్రీమతి విజయలక్ష్మీ దాస్ హార్వర్డ్ యూనివర్శిటీలో, ఆమెరికాలోని 'విమెన్ వరల్డ్ బ్యాంకింగ్' సంస్థలో ఆర్థిక శాస్త్రంలో మరింత ఉన్నత విద్యను అభ్యసించారు, మరిన్ని నైపుణ్యాలను సంతరించుకున్నారు. తన స్వరాష్ట్రమైన తమిళనాడులో, మద్రాసు విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని లైంగిక అసమానతలు, పేదల, మహిళల అమాయకత్వం, అసహాయత ఆధారంగా సాగుతున్న ఆర్థిక దోపిడీ తనను పేద మహిళలకు అండగా నిలవమంటూ విజయలక్ష్మీ దాస్‌కు కర్తవ్యబోధ చేశాయి. అంతే! నాటినుంచి ఆమె జీవితమంతా మహిళా ఆర్థిక పురోగతికి ఆత్మీయ ఆలంబనగా మారిపోయింది.

తొలుత హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో, ఆ తర్వాత అహ్మదాబాద్‌లోని ఏ కె ఆర్ ఎస్ పి లో పనిచేసిన శ్రీమతి విజయలక్ష్మి 1989 లో 'సేవ సహకార బ్యాంక్'ని, అనంతరం 'ఫ్రెండ్స్ ఆఫ్ విమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్– ఇండియా' (ఎఫ్ డబ్ల్యు డబ్ల్యు బి) వంటి విశిష్ట సంస్థలను ఏర్పాటుచేసిన భారత 'మహిళా సాధికారత' మహోద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీమతి ఇలాభట్‌ను కలుసుకోవడం ఆమె జీవితానికే కాదు భారతీయ సూక్ష్మరుణ రంగానికి కూడా ఒక మేలు మలుపు!

### ఏపిమాస్ పాలకవర్గ సభ్యురాలిగా ...

శ్రీమతి విజయలక్ష్మీ దాస్ కొద్దికాలంపాటు ఏపిమాస్ డైరెక్టర్ల బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. ఏపిమాస్ విశిష్ట సేవలను అందించడానికి ఆమె ఎన్నో విలువైన సలహాలు, సూచనలు అందించారు. శ్రీమతి విజయలక్ష్మి హఠాన్మరణం పట్ల ఏపిమాస్ పాలక వర్గం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసింది.

ఎఫ్ డబ్ల్యు డబ్ల్యు బి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా సేవలందిస్తూనే శ్రీమతి విజయలక్ష్మీ దాస్ అనేక సంస్థల పాలకవర్గాలలో, ప్రత్యేక సంఘాలలో సభ్యురాలిగా పనిచేశారు. నాబార్డ్ లో రుణ సదుపాయం, మద్దతు సేవల విభాగంలో లైంగిక సమస్యలపై ఏర్పాటుచేసిన స్థాయీ సంఘంలో సభ్యురాలిగా పనిచేశారు. సి గ్యాప్ ప్రాజెక్ట్ సలహా సంఘం సభ్యురాలిగా, సూక్ష్మరుణంపై రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ సభ్యురాలిగా, కూడా ఆమె పనిచేశారు.

ఏపిమాస్ తో పాటు ఎంక్రిల్, ఇండియన్ స్కూల్ ఆఫ్ మైక్రోఫైనాన్స్ ఫర్ విమెన్, సిడ్బి, పాలకవర్గాలలో ఆమె సభ్యురాలిగా పనిచేశారు.

### అటు ఎస్ హెచ్ జి లకు, ఇటు ఎఫ్ పి ఓ లకు...

ఎఫ్ డబ్ల్యు డబ్ల్యు బి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సి ఇ ఓ) శ్రీమతి విజయలక్ష్మి ఒక కొత్త చరిత్రకే శ్రీకారం చుట్టారు. మహిళలు, ముఖ్యంగా గ్రామీణ మహిళలు ఎన్నో రకాల పరిమితుల మధ్య జీవిస్తూ ఏమాత్రం ఆర్థిక సహకారం అందక పడుతున్న దురవస్థను గురించి చక్కని అవగాహన వున్న శ్రీమతి దాస్ దేశవ్యాప్తంగా ముఖ్యంగా మహిళా స్వయం సహాయ సంఘాలు, పేదల సంఘాలతో పనిచేసే 200 పైగా స్వచ్ఛంద సంస్థలకు, ఆర్థిక సంస్థలకు పెద్దగా హామీలు, పూచీకత్తులు లేకుండా, తక్కువ వడ్డీకి రుణాలు అందజేశారు. 300 కు పైగా సంస్థలకు సాంకేతిక సహకారం అందించారు. ఆ విధంగా సూక్ష్మరుణ రంగానికి ఆమె కొత్త ఊపిరులూదారు.

నాడు మహిళా స్వయం సహాయ సంఘాలకు తోడ్పాటు అందించిన శ్రీమతి దాస్ వ్యవసాయ రంగంలో సగానికి పైగా వున్న రైతు మహిళలకు, పేద రైతులకు అండగా నిలవడంకోసం ఈ మధ్య కాలంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు (ఎఫ్ పి ఓ లకు) సులభతరమైన రుణాలు ఇస్తూ వచ్చారు. నేటికి ఎనిమిది రాష్ట్రాలలో 80 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు శ్రీమతి విజయలక్ష్మి దాస్ నేతృత్వంలోని ఎఫ్ డబ్ల్యు డబ్ల్యు బి రుణ సహాయం అందించింది.

'ఆర్థిక చేకూర్పు' (ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్) రంగ నిపుణుడు శ్రీ శ్రీరామ్ పేర్కొన్నట్టు ఆమె మరణం ఈ రంగంలోని ఎందరో నాయకులకు మెత్తని మనసు కలిగిన మాతృమరణంలాంటిది.

**మహిళా నాయకత్వం పెరగాలి**

'ఆర్థిక చేకూర్పు' (ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్) రంగం ఎన్నో రెట్లు అభివృద్ధి సాధించింది. అయితే ఆ ప్రగతి వేగానికి అనుగుణంగా ఆ రంగంలో మహిళల నాయకత్వం పెరగలేదు. అధిక సంఖ్యలో మహిళలే లబ్ధిదారులుగా వున్న ఈ రంగంలో మరింతగా మహిళలు నాయకత్వ పాత్ర నిర్వహించాలి' అని శ్రీమతి విజయలక్ష్మీ దాస్ ఆకాంక్షించారు. 'సూక్ష్మరుణాలు పొందే మహిళలు వ్యాపార నైపుణ్యాలను సంతరించుకోవాలి, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి' అని కూడా ఆమె మహిళల ప్రగతికి మార్గ నిర్దేశం చేశారు. ఆ ఆకాంక్ష.ను నెరవేర్చడమే మహిళలు, సమాజం ఆమెకు ఇచ్చే ఘన నివాళి!

■


## ఫారమ్ - IV

'మహిళా సాధికారత' తెలుగు మాస పత్రిక యాజమాన్యం, ఇతర అంశాలకు సంబంధించిన ప్రకటన

---

1. ప్రచురణ కేంద్రం : హైదరాబాద్
2. ప్రచురణ కాల వ్యవధి: నెల (మాస పత్రిక)
3. ముద్రణకర్త పేరు : టి.చంద్రశేఖర్ రెడ్డి
   జాతీయత : భారతీయత
   చిరునామా : ఏపిమాస్ కార్యాలయం,ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089
4. ప్రచురణకర్త పేరు : టి.చంద్రశేఖర్ రెడ్డి
   జాతీయత : భారతీయత
   చిరునామా : ఏపిమాస్ కార్యాలయం,ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089
5. సంపాదకుని పేరు : టి.చంద్రశేఖర్ రెడ్డి
   జాతీయత : భారతీయత
   చిరునామా : ఏపిమాస్ కార్యాలయం,ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089
6. పత్రిక యాజమాన్యంలో భాగస్వాములైన లేదా మొత్తం వాటా ధనంలో ఒక శాతానికి మించి వాటాదారులైన వ్యక్తుల పేర్లు, చిరునామాలు: ---లేరు---

టి.చంద్రశేఖర్ రెడ్డి అనే నేను పైన పేర్కొన్న అంశాలన్నీ నాకు తెలిసినంతవరకు వాస్తవమని నమ్ముతూ ఇందు మూలముగా ప్రకటిస్తున్నాను.

తేదీ:01-03-2020 ప్రచురణకర్త సంతకం

# తేనెటీగల పెంపకానికి రాయితీలు !

**అ**నేక ఔషధ గుణాలున్న తేనెకు నిత్యం డిమాండ్ ఉంటుంది. ఆరోగ్య ప్రదాయినిగా, సౌందర్య సాధనంగా తేనె వాడకం పెరుగుతోంది. సరైన అవగాహనతో కుటీర పరిశ్రమగా తేనెటీగల పెంపకం చేపడితే స్థిరమైన ఆదాయం లభిస్తుందని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ జి.శాలిరాజు (94914 10128) తెలిపారు. ప్రారంభంలో తక్కువ తేనెటీగలతో పెంపకం చేపట్టి, అనుభవం వచ్చాక వాటి సంఖ్యను పెంచుతూ అధిక లాభాలు ఆర్జించవచ్చు. తేనెటీగల పెంపకానికి నిపుణుల ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ తప్పనిసరి. ఒకరిని చూసి మరొకరు పెంపకం చేస్తే... నష్టాలు వస్తాయి. తేనెటీగల్లో అయిదు జాతులున్నప్పటికీ, దేశవాళ, ఐరోపా తేనెటీగలు మాత్రమే పెంపకానికి అనువైనవి.



- తేనెటీగలకు పువ్వుల్లో ఉండే పుప్పొడి, మకరందమే ఆహారం. నాణ్యమైన తేనె ఉత్పత్తికి పుప్పొడి, మకరందంలను సమృద్ధిగా అందించగల పైర్లు, మొక్కలు లేదా తోటలు ఉన్న ప్రదేశాలు ఉండాలి.
- మకరందం, పుప్పొడి అందించేవి : నిమ్మ, నారింజ, బత్తాయి, ఉసిరి, వెలగ, జీడిమామిడి, అరటి, రేగు, దానిమ్మ, తాటి, పుచ్చ, జామ, మామిడి, దోస, గుమ్మడి, బీర, పొట్ల, కాకర, పొద్దుతిరుగుడు, ఆవాలు, నువ్వులు, కుసుమ.
- మకరందం, పుప్పొడి అందించేవి : నిమ్మ, నారింజ, బత్తాయి, ఉసిరి, వెలగ, జీడిమామిడి, అరటి, రేగు, దానిమ్మ, తాటి, పుచ్చ, జామ, మామిడి, దోస, గుమ్మడి, బీర, పొట్ల, కాకర, పొద్దుతిరుగుడు, ఆవాలు, నువ్వులు, కుసుమ.

**మకరందం అందించేవి :** ఉసిరి, వెలగ, నేరేడు, కానుగ, టేకు, మునగ, యూకలిప్టస్, చింత, వేప, కుంకుడు.

- పుప్పొడి అందించేవి : కొబ్బరి, ఆయిల్‌పామ్, జామ, దానిమ్మ, ఆముదం, వంగ, మిరప, టమాట, చిలగడదుంప, జొన్న, మొక్కజొన్న, సజ్జ, కొర్ర

**పాటించాల్సిన జాగ్రత్తలు**

- తేనెటీగల పెంపకంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడితో పాటు స్వచ్ఛమైన తేనె లభిస్తుంది. ఈ పెంపక యూనిట్ల వద్దకు వ్యాపారులే వచ్చి కొనుగోలు చేస్తున్నారు.
- తేనెటీగలు చల్లని వాతావరణంలో చాలా ఉత్సాహంగా ఉండి, తేనెను అధికంగా తయారుచేస్తాయి. ఏప్రిల్, మేలో ఎండ వేడిమిని తట్టుకోలేవు. వర్షాకాలంలో అధిక వర్షాలకు తేనెటీగలు చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ సమయాల్లో బెల్లాన్ని పాకంగా చేసి ఆహారంగా అందించాలి.
- శిక్షణ పొందిన రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలోనే ఈగలు, పెట్టెలు లభిస్తాయి. ఈగలతో కలిపి పెట్టె 5 వేల రూపాయలకు అందిస్తారు. పెట్టె మాత్రం 2 వేల రూపాయలకు అందిస్తున్నారు.
- ఒక్కో యూనిట్‌కు ఉద్యానశాఖ నుంచి 40 శాతం రాయితీ అందిస్తున్నారు. అన్ని కులాల వారికి ఇదే రాయితీ వర్తిస్తుంది. ఎనిమిది పెట్టెలకు కలిపి 20,800 రూపాయలు రాయితీ ఇస్తారు.
- ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా తేనెటీగల పెంపకం యూనిట్లకు రుణాలు అందిస్తున్నారు.

– ఈనాడు సౌజన్యంతో

■

రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యుల అవగాహన కోసం
మాస్ రూపొందించిన 15 పోస్టర్ల మాలికలో మొదటి పోస్టర్ !

# కలిసికట్టుగా చేయగల కార్యక్రమములు




apmas

MAHILA SADHIKARATHA
Publication Date: 01-03-2020; Posting Date: 05-03-2020

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2018-20






అస్సాంలోని గౌహతిలో నాబార్డ్ ఎఫ్ పి ఓ ల సి ఇ ఓ లకు మాస్ శిక్షణ...నేపాల్ లో 'మాస్' బృందం అవగాహన పర్యటన




వాల్మీకిపురం ఎఫ్ పి ఓ వార్షిక సర్వసభ్య సమావేశం దృశ్యాలు





మర్యాదరామన్న పట్నం, నిమ్మనపల్లి రైతు సమృద్ధి సేవా కేంద్రాల (ఎఫ్ డి సి ల) ప్రారంభోత్సవ దృశ్యాలు




'మాస్' ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి మర్యాదరామన్న పట్నం ఎఫ్ పి సి సందర్శన ... చిత్తూరు మాస్ బృందంతో సి ఎస్

బట్వాడా కాకపోతే దయచేసి
ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089